తీన్మార్
తెలుగు దినపత్రిక

# మణిపూర్ లో అస్థిత్వ ఘర్షణ

ఈశాన్య రాష్ట్రాల్లో ఒకటైన మణి పూర్ మంటల్లో మండుతోంది. ఆ రాష్ట్రంలో హింస కొత్త కాకపోయినా, ఈసారి జరుగుతున్న ఘర్షణలు స్థానికుల మధ్యనే కావడం ఆందోళన కలిగిస్తోంది. మణిపూర్‌లో 60 శాతం పైగా ఉన్న మెయితీలకూ. 40 శాతం ఉన్న కుకీలు, ఇతర గిరిజన జాతులకూ మధ్య ఇప్పుడు జరుగుతున్న ఘర్షణలు మణిపూర్ అస్తిత్వాన్ని ప్రశ్నిస్తున్నాయి. మణి పూర్‌కి మయన్మార్ సరిహద్దు ఉంది. ఒక్క మణిపూర్‌కే కాక, ఈశాన్య రాష్ట్రాల్లో ప్రధానమైన అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మిజోరంలకు కూడా మయన్మార్ సరి హద్దు ఉంది. మయన్మార్‌లో గిరిజన తెగల వారు మన సరిహద్దు రాష్ట్రాల్లోకి చొచ్చుకుని వచ్చి ఘర్షణలకు కారకులవుతున్నారు. ఇది పాత కథ. ఇప్పుడు మెయితీ తెగ వారు తమను షెడ్యూల్డ్ జాతుల్లో చేర్చాలంటూ ఆందోళన సాగిస్తున్నారు. వారిని ఎస్టీల్లో చేరిస్తే తమకు ప్రస్తుతం లభిస్తున్న సదుపాయాలు ఆగిపోతాయని, లేదా తక్కువ అవుతాయనీ కుకీలు, ఇతర గిరిజన జాతుల వారు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా, విద్యార్థు లు, యువకులు తమ ఉద్యోగావకాశాలు దెబ్బతింటా యని నిరసన వ్యక్తం చేస్తున్నారు. మెయితీల ఉద్యమాన్ని ప్రతిఘటిస్తూ కుకీలు ఆందోళన నిర్వహిస్తున్నారు. వారి కి మద్దతుగా ఐదు విద్యార్థి సంఘాల వారు రంగంలో ప్రవేశించడంతో ఉద్యమం హింసాత్మకంగా పరిణమిం చింది. ప్రభుత్వ వాహనాలనూ, అతిథి గృహాలను ఆందో ళనకారులు దగ్ధం చేస్తున్నారు. ఈ ఘర్షణల కారణంగా 9వేల మందిపైగా నిరాశ్రయులయ్యారు. ఈ ఉద్యమం లో మయన్మార్ గిరిజన తెగలు ప్రవేశించడం ఆందోళన కలిగిస్తున్న అంశం. మణిపూర్ ముఖ్యమంత్రి బీరేన్‌సిం గ్ ఉద్యమకారులను శాంతించమని కోరినా ఆయన విజ్ఞప్తిని ఎవరూ ఖాతరు చేయలేదు. పరిస్థితి విషమిస్తుం డటంతో గవర్నర్ పేరిట కనిపిస్తే కాల్చివేతకు ఉత్తర్వులు జారీ చేశారు. మణిపూర్‌లో నాగా, కుకీ గిరిజన వర్గాలు కూడా ఆందోళనల్లో పాల్గొంటున్నాయి. ఇప్పుడు మణిపూర్‌లో జరుగుతున్న ఘర్షణల వంటివి దేశంలో పలు ప్రాంతాల్లో జరుగుతున్నాయి. స్థానికత అంశం ఎప్పుడూ వివాదాలను రేపుతుంటుంది. మెయితీల మాదిరిగానే మిగిలిన రాష్ట్రాల్లో కొన్ని వర్గాలు ఎస్టీ జాబితాల్లో చేర్చమని ఆందోళనలు జరుపు తున్నారు. రిజర్వేషన్ల ఫలితాలు తమకు దక్కవేమోనని ఎస్టీ వర్గాలు ఆందోళన చెందుతున్నాయి. ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాల్లో ఇది ప్రధానమైన సమస్య. గతంలో అసోంలోకి విదేశీయులు ప్రవేశించారన్న కారణంగా స్థానికులు ఆందోళనలు నిర్వహించారు. ఈ ఆందోళన లు ఉద్యమకారులను నాయకులను చేసింది. ముఖ్యం గా, అసోం స్టూడెంట్స్ యూనియన్ (ఆసు) నాయకుడు ప్రఫుల్లకుమార్ మహంతా ముఖ్యమంత్రి కాగలిగారంటే వేర్పాటు ఉద్యమ ప్రభావమే. మెయితీలను షెడ్యూల్డ్ తెగల జాబితాలో చేర్చవద్దని ఈ జాతుల వారు ఆందోళన సాగిస్తున్నారు. ప్రభుత్వాన్ని అస్థిర పర్చే కుట్ర జరుగుతోందని ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ ఆరోపించా రు. కాగా, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ముఖ్యమంత్రి బిరేన్ సింగ్‌తో సంప్రదిస్తున్నారు. పరిస్థితిని ఎప్పటిక ప్పుడు తెలుసుకుంటున్నారు. అసోం రైఫిల్స్, ఇతర బలగాలను ప్రత్యేక విమానంలో ఇంఫాల్‌కి పంపారు. ఇప్పటికే ముఖ్యమైన ప్రాంతాలను భద్రతాదళాలు తమ స్వాధీనంలోకి తెచ్చుకున్నాయి. పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించడంవల్ల నిత్యావసరాలు దొరకక ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. అయితే, వదంతుల కారణంగానూ, సమాచార లోపం కారణంగానూ ఘర్షణలు దావానలంలా వ్యాపిస్తున్నాయి. మణిపూర్ లో గతంలో జరిగిన అల్లర్లకూ, ఈ ఘర్షణలకూ తేడా ఉంది. బీహార్, తదితర ప్రాంతాల నుంచి వ్యాపారాల నిమిత్తం వచ్చిన వారు స్థానికులను అణగదొక్కుతున్నా రన్న అపోహల కారణంగా గతంలో అల్లర్లు జరిగాయి. ఇప్పుడు మణిపూర్‌లో జరుగుతున్న ఘర్షణల వంటివి దేశంలో పలు ప్రాంతాల్లో జరుగుతున్నాయి. స్థానికత అంశం ఎప్పుడూ వివాదాలను రేపుతుంటుంది. మెయితీల మాదిరిగానే మిగిలిన రాష్ట్రాల్లో కొన్ని వర్గాలు ఎస్టీ జాబితాల్లో చేర్చమని ఆందోళనలు జరుపు తున్నారు. రిజర్వేషన్ల ఫలితాలు తమకు దక్కవేమోనని ఎస్టీ వర్గాలు ఆందోళన చెందుతున్నాయి. ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాల్లో ఇది ప్రధానమైన సమస్య. గతంలో అసోంలోకి విదేశీయులు ప్రవేశించారన్న కారణంగా స్థానికులు ఆందోళనలు నిర్వహించారు. ఈ ఆందోళన లు ఉద్యమకారులను నాయకులను చేసింది. ముఖ్యం గా, అసోం స్టూడెంట్స్ యూనియన్ (ఆసు) నాయకుడు ప్రఫుల్లకుమార్ మహంతా ముఖ్యమంత్రి కాగలి గారంటే వేర్పాటు ఉద్యమ ప్రభావమే. అలాగే, అసోం ప్రస్తుత ముఖ్యమంత్రి బిశ్వ శర్మ కూడా ఉద్యమాల కారణంగానే నాయకునిగా ఎదిగారు. ఈ ఉద్యమాల వల్ల వ్యక్తులు లాభం పొందుతున్నారు తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదు. అసోం ఉద్యమంలో భాగంగా 80వ దశకంలో నల్లి అనే ప్రాంతంలో ఎంతోమంది మరణించారు. ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ ఇటు మహంతాతో చర్చలు జరుపుతూనే, మరో వంక ఉద్యమాన్ని అణచివేయడానికి కఠిన చర్యలు తీసుకున్నారు. సరిహద్దు రాష్ట్రాల్లో చిచ్చు రగిల్చేందుకు చైనా అగ్గి రాజేస్తోంది. మయన్మార్ ని, ఇతర సరిహద్దు దేశాలను ఎగదోసి భారత్‌లో అస్థిర పరిస్థితులను సృష్టిస్తోంది. స్థానికంగా సమస్యలేవీ లేక పోతే పొరుగుదేశాలు ఏమీ చేయలేవు. ఇప్పుడు మణి పూర్‌లో మెయితీలకూ, గిరిజనులకూ మధ్య అనుమా నాలు పెనుభూతమై ఈ ఘర్షణలకు కారణమయ్యాయి. కేంద్ర నాయకులంతా కర్నాటకలో బీజేపీ తరపున ప్రచారంలో నిమగ్నమైన తరుణంలో మణిపూర్ వర్గాలు ఈ ఘర్షణలకు పాల్పడటం దుర్మార్గమే. దీనిని బట్టి పథకం ప్రకారమే ఆందోళనలను రాజకీయ నాయకులు ప్రోత్సహిస్తున్నట్టుగా కనిపిస్తోంది. హింసాత్మక ఘటనలను అదుపు చేసేందుకు కఠిన చర్యలు తప్పనిసరి.

# జిల్లాల్లో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చేయాలి

**- పోరిక రాహుల్ నాయక్, సేవాలాల్ సేన తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు**



ములుగు, సెప్టెంబర్ 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర రైతు సమితి రాష్ట్ర అధ్యక్షులు పల్లా రాజేశ్వర్ రెడ్డిని మంగళవారం హైదరాబాదులో కలిసి ములుగు జిల్లా విస్తీర్ణంలో అన్ని జిల్లాల కంటే పెద్దదిగా ఉంటూ వ్యవసాయ రంగంలో కూడా అత్యధికంగా వరి, మిర్చి, పెసరు, పత్తి, మినుములు, కందులు దాదాపుగా మొత్తం లక్ష యాభై ఎకరాలు సాగు చేస్తూ రైతులు పంటలు పండిస్తూ ములుగు జిల్లాల్లో పండిన పంటను వేరే రాష్ట్రానికి కూడా ఎగుమతి చేస్తున్నందున వ్యవసాయం చేస్తున్న కుటుంబాలు కూడా జిల్లాలో అధికంగా ఉంటూ వ్యవసాయం చేస్తూ వారి పిల్లల కొరకు తప్పకుండా వ్యవసాయం గురించి నేర్చుకోవాలనే తపనతో వారు వ్యవసాయానికి సంబంధించిన చదువును నేర్చుకోవాలంటే వారు నివసిస్తున్న ప్రదేశాలలో వ్యవసాయ పొలాలు కూడా దగ్గర ఉన్నందున థిరీ మరియు ప్రాజెక్టు వర్క్ చదవడంతో పాటుగా ప్రాక్టికల్ గా పొలాలకు వెళ్లి చూడడం వల్ల వారికి ప్రత్యక్ష అనుభూతి కలుగుతుంది కాబట్టి దీనిని దృష్టిలో పెట్టుకుని వేరే జిల్లాల్లో కెళ్ళి చదవడం కంటే మన జిల్లాలో ఉంటే చాలామంది విద్యార్థులు ఆ వైపు వారి యొక్క అడుగులు పడతాయని కనుక ములుగు జిల్లాల్లో తప్పనిసరిగా వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ఉంటే బాగుంటుందని ఆ కళాశాల మంజులయ్యే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి మీ ద్వారా సిఫారసు చేసి మా గిరిజన విద్యార్థుల భవిష్యత్తులో వెలుగులు నింపాలని మనస్పూర్తిగా కోరారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోత్ సంతోష్ నాయక్, సేవాలాల్ విద్యార్థి సేన జిల్లా నాయకులు జరుపుల పవన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కేయులో బాటనీ విభాగం హెడ్ నియామకంపై హైకోర్టులో కేసు

**- ఉత్తర్వులను చాలెంజ్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించిన డా. లలితా కుమారి**




హన్మకొండ, సెప్టెంబర్ 19 (తీన్మార్ న్యూస్): కాకతీయ యూనివర్సిటీ వీసీ నిర్ణయంపై మళ్ళీ హైకోర్టులో కేసు నమోదు అయింది. జూలై 7, 2023 న యూనివర్సిటీ లోని బాటనీ విభాగం హెడ్ గా ఒప్పంద అధ్యాపకుడయిన డా. లక్ష్మారెడ్డిని నియమిస్తూ వీసీ ఆమోదాల మేరకు రిజిస్ట్రార్ తీసిన హెడ్ ఉత్తర్వులను చాలెంజ్ చేస్తూ అదే విభాగానికి చెందిన సహాయ ఆచార్యులు డా. లలితా కుమారి హైకోర్టును ఆశ్రయించారు. ఈరోజు ఈ కేసుకు సంబందించిన వాదనలు జరిగినట్లు సమాచారం. ఒక రెగ్యులర్ ఫ్యాకల్టీ సర్వీసులో వుండగా ఒక ఒప్పంద అధ్యాపకుడిని హెడ్ గా నియమించడం యూనివర్సిటీ యాక్ట్ కు విరుద్ధం అని డా.లలితా కుమారి తరుపున వున్న న్యాయవాది వాదించారు. యూనివర్సిటీ తరపున స్టాండింగ్ కౌన్సిల్ సమాధానం చెప్తూ, విద్యార్థులు ఇచ్చిన ఫిర్యాదు వలన హెడ్ షిప్ ఇవ్వలేదని మాట్లాడారు. విద్యార్థులు ఫిర్యాదు చేస్తే దానికి నోటీసులు ఇవ్వాలని కాని హెడ్ షిప్ ఇవ్వకపోవడం యూనివర్సిటీ యాక్ట్ కు విరుద్ధం అని డా.లలితా కుమారి తరుపున న్యాయవాది తెలిపినట్లు సమాచారం. న్యాయమూర్తి కలుగ చేసుకుంటూ, ఒక రెగ్యులర్ టీచర్ వుండగా ఒక ఒప్పంద అధ్యాపకుడికి హెడ్ షిప్ ఎలా ఇస్తారని యూనివర్సిటీ తరపు న్యాయవాదిని ప్రశ్నించినట్లు సమాచారం. చివరకు కౌంటర్ వేయడానికి అవకాశం ఇచ్చినట్లు సమాచారం.

# పశువుల గర్భకోశవ్యాధి నివారణ క్యాంప్






రామన్నపేట, సెప్టెంబర్ 19(తీన్మార్ న్యూస్): మండలంలోని నీర్నేముల గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశువులకు గర్భకోశవ్యాధి నివారణ క్యాంప్ మరియు ఉచిత గాలికుంటు నివారణ టీకాలు మరియు నష్టుల నివారణ మందులు 112 పశువులకు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ముత్యాల సుజాత రవి, వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్ లు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమములో డిఎల్డిఎ ఏడి డాక్టర్ పాశం శ్రీనివాసరెడ్డి, రామన్నపేట ఏరియా పశువైద్యశాల ఏడి డాక్టర్ సంజీవ్ రావు, మండల పశు వైద్యులు డాక్టర్ ఎం.శ్రీధర్ రెడ్డి, డాక్టర్ శాంతిబాబు, పశువైద్య సిబ్బంది సీహెచ్.యాదయ్య, శ్రీనివాస్, నరేష్, భాను, రాజేందర్, గోపాలమిత్రులు సురేష్, నర్సింహ, మల్లేష్, ముత్తయ్యలు పాలసంఘం చైర్మన్ బెట్టి వరమ్మ యాదయ్య, అధిక సంఖ్యలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత చేనేత కార్మిక జాతీయ సదస్సును జయప్రదం చేయండి

**- చేనేత కార్మిక సంఘంరాష్ట్ర సహాయ కార్యదర్శి చేన్న రాజేష్**



ఆలేరు, సెప్టెంబర్ 19(తీన్మార్ న్యూస్): ఈనెల 22వ తేదీనాడు అఖిల భారత చేనేత కార్మికుల జాతీయ సదస్సును జయప్రద చేయాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి చేన్న రాజేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో వ్యవసాయం తరువాత అతిపెద్ద గ్రామీణ ఉపాధి రంగం చేనేత పరిశ్రమ భారత జాతిపిత మహాత్మాగాంధీ గారు వ్యవసాయం మరియు చేనేత దేశానికి రెండు కళ్ళు అని అన్నారు. ఆనాటి స్వాతంత్ర్య పోరాటంలో జాతీయ జెండాలో “రాట్నం”తో స్వదేశీ చేనేత రంగ రక్షణకు విదేశీ వస్త్ర బహిష్కరణ పిలుపుతో స్వాతంత్ర్య ఉద్యమానికి ఊపిరిలూదింది. నాటి నుండి నేటి వరకు భారతదేశ చేనేత వస్త్రాలకు ప్రపంచంలో ప్రత్యేక స్థానం ఉన్నది. ఇంత గొప్ప చరిత్ర కలిగిన చేనేత వృత్తి నేటి భారతదేశంలో సంక్షోభం లో కొట్టుమిట్టాడుతున్నది. చేనేత వృత్తిపై ఆధారపడిన చేనేత కార్మికులు ఉపాధి కోల్పోతూ, వారు కన్న కలలు అంతరించిపోయే ప్రమాదం ఉన్నది. భారతదేశ వ్యాప్తంగా లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్న చేనేత రంగాన్ని రక్షించాల్సిన కేంద్ర ప్రభుత్వం వివక్షతో జిఎస్టీ విధించి చేనేత రంగాన్ని చావు దెబ్బ తీస్తున్నది దశాబ్దాలుగా ఉన్న జాతీయ చేనేత బోర్డును రద్దు చేసి చేనేత గొంతు నొక్కింది. మహాత్మాగాంధీ బునకర్ భీమాయోజన, ఐసిఐసిఐ లాంబాడ్ హెల్త్ స్కీం, హౌస్ కం వర్క్ షెడ్ లాంటి కేంద్ర పథకాలను రద్దు చేయడమే కాకుండా గత పాలక ప్రభుత్వాలు దశాబ్దాలుగా వేలకోట్లు కేటాయించగా నేటి 2022 2023 బడ్జెట్లో చేనేత రంగానికి కేవలం 200 కోట్ల బడ్జెట్ కేటాయించి స్వభావరీత్యా కార్పొరేట్ పక్షపాతి అయిన నేటి కేంద్రం ప్రభుత్వం చేనేతను నాశనం చేస్తూ చేనేత కార్మికులపై ఉక్కు పాదాన్ని మోపుతున్నది. నేటి క్లిష్ట తరుణంలో చేనేత పరిశ్రమను మరియు చేనేత పరిశ్రమ పైన ఆధారపడిన చేనేత కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత చేనేత మిత్రులమైన మనందరిపైన ఉన్నది.

ఈ నేపథ్యంలో భారతదేశంలో ఉన్న చేనేత కార్మికులకు ఉపాధి భద్రత, కనీస వేతనాలు, చేనేతపై జిఎస్టీ రద్దు కోసం, జాతీయ చేనేత కార్మిక సంక్షేమ బోర్డు సాధన కోసం అఖిల భారత స్థాయిలో ఉద్యమాలను ఉధృతం చేయడానికి ప్రణాళికలను రూపొందించుటకు “అఖిల భారత చేనేత కార్మికుల జాతీయ సదస్సు” తేది 22-09-2023న సుందరయ్య విజ్ఞాన కేంద్రం, హైదరాబాద్ లో నిర్వహిస్తున్నాము. అఖిల భారత చేనేత కార్మికుల జాతీయ సదస్సు లో చర్చించడానికి భారతదేశ వ్యాప్తంగా చేనేత రంగంలో పని చేస్తున్న ప్రముఖ చేనేత ప్రతినిధులు పాల్గొననున్నారు.

# చట్టసభలో 33% మహిళా రిజర్వేషన్ కు బీఎస్పీ మద్దతు



మక్తల్, సెప్టెంబర్ 19(తీన్మార్ న్యూస్): బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వాకిటి అంజనేయులు ముదిరాజ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చట్టసభలో 33% మహిళలకు రిజర్వేషన్ ఇవ్వడం హర్షితగా విషయమే మరియు రిజర్వేషన్ అమలు చేయడం వల్ల మా పార్టీ కూడా కట్టుబడి ఉంది.ప్రస్తుతం మూడు నెలలు జరిగే ఎన్నికలు కాలపరిమితి తక్కువగా ఉన్నందువలన మహిళా అభ్యర్థులను ప్రకటించడానికి సరైన సమయ సరిపోనందున దీనిపై వచ్చే ఐదు సంవత్సరాల్లో ఎన్నికల వరకు సమయం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం కోరుతున్నాము.

అన్ని అసెంబ్లీలో బహుజనులు రాజకీయ జీవితం నాశనం చేసుకుని ఇప్పుడిప్పుడే అవకాశాలు వాళ్లకు వస్తున్నాయి, ప్రజలు కూడా వాళ్ళని ఆరాధిస్తున్నారు. వారికి అవకాశం కల్పించాలని నా అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాను కానీ స్థానిక సంస్థల్లో ఉద్యోగాలు రిజర్వేషన్లు ప్రతి నియామకాల్లో 33% శాతం రిజర్వేషన్ అమలు చేసేందుకు బీఎస్పీ పార్టీ భారత రాజ్యాంగాన్ని అమలు చేయాలని కట్టుబడి ఉంది. బహుజన్ సమాజ్ పార్టీ లో 2016 నుండి ఇప్పటివరకు పని చేస్తున్నాను, మా పార్టీ బీసీలకు 60 నుండి 70 ఎమ్మెల్యే స్థానాలు కేటాయిస్తుంది. నారాయణపేట జిల్లా మఖ్తల్ అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వాకిటి ఆంజనేయులు ముదిరాజ్ అను నేను పార్టీ పరంగా నామినేషన్ వేశారు. మరియు కేంద్ర ప్రభుత్వం చట్టసభలో 33% మహిళలకు రిజర్వేషన్ చేయవలసి పరిస్థితి వస్తే మా సతీమణి వాకిటి లక్ష్మి అలియాస్ వరలక్ష్మి కి టికెట్ వస్తుందని ప్రజలందరూ ఆరాధించి మాకు ఓటు వేసి బీసీలను గెలిపించాలని కోరుతున్నాము.

# అండగా ఉంది సీతక్క.. నాగజ్యోతి కాదు

**- నాగజ్యోతి మాకేం చేయలే..**
**- సీతక్క మీద చేస్తున్న విమర్శలను ఖండించిన కాల్వపల్లి గ్రామస్తులు**

తాడ్వాయి, సెప్టెంబర్ 19 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపల్లిలో ఎమ్మెల్యే సీతక్క మీద ఇటీవల బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలను గ్రామస్తులు ఖండించారు. ఈ సందర్భంగా పలువురు స్థానిక మహిళలు మాట్లాడుతూ వరదల సమయంలో ఎమ్మెల్యే సీతక్క తమ గ్రామాల్లో పర్యటించి, నిత్యావసరాలు, ఆర్థిక సహాయం అందజేశారన్నారు. జడ్పీ ఛైర్పర్సన్ నాగజ్యోతి ఎవరికి అండగా నిలిచిందో చూపాలన్నారు. నాగజ్యోతి తమ వద్దకు రాలేదు, ఎలాంటి సహాయం చేయలేదని అన్నారు.

# బదిలీపై వచ్చిన ప్రధానోపాధ్యాయునికి స్వాగతం



తుర్కపల్లి, సెప్టెంబర్ 19(తీన్మార్ న్యూస్): మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా బదిలీపై విచ్చేసిన ప్రధానోపాధ్యాయులు (హెడ్ మాస్టర్) శ్రీనివాస్ కి పూర్వ విద్యార్థి షేక్ షాదుల్లా స్వాగతం తెలిపి చిరు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటాచారి, ఉపేంద్ర రావు, బిక్షమయ్య, మదన్, వెంకట్ రెడ్డి, విశ్వేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# కొలువు దీరిన గణనాథులు



ఆలేరు, సెప్టెంబర్ 19(తీన్మార్ న్యూస్): గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని అన్ని గ్రామాల్లో కొలువు దీరిన వినాయకుని విగ్రహాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే బహుపేట గ్రామంలో పంజాల జనార్దన్ గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి వినాయకుని విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పంజాల మణెమ్మ, భానుచందర్, విజయ్, తదితరులు ఉన్నారు.

# పేదింటి బిడ్డకు మెడికల్ సీటు



రాజాపేట, సెప్టెంబర్ 19(తీన్మార్ న్యూస్): మండల కేంద్రానికి చెందిన చేనేత కార్మిక కుటుంబానికి చెందిన పొన్న సంతోష్ బాలమని దంపతుల ప్రథమ కుమార్తె మైత్రికి సర్కార్ మెడికల్ సీట్ లభించింది. ఇటీవల విడుదలైన నీట్ పరీక్ష ఫలితాల్లో మైత్రికి స్టేట్ ర్యాంక్ 3500 రాగా ఆల్ ఇండియా ర్యాంక్ 1,50,000 రావడంతో మెడికల్ సీట్ కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడంతో నిర్మల్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు వచ్చింది. మెడికల్ సీట్ సాధించిన మైత్రికి కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# మృతుడి కుటుంబానికి మెగారెడ్డి ఆర్థిక సాయం




పెబ్బేరు, సెప్టెంబర్ 19(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మండలం రంగాపురం గ్రామానికి చెందిన సంధ్య పోగు రాముడు (35) సోమవారం రాత్రి అనారోగ్యంతోమృతి చెందాడు. ఇట్టి విషయాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు మెగా రెడ్డి దృష్టికి తీసుకుపోగా రూ.10వేల ఆర్థిక సాయంగా పంపించగా మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు, బెరికి లక్ష్మన్న, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బాలస్వామి లు కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో దామోదర్ నాయుడు, పిట్ట రాముడు, చంద్రయ్య, కురుమయ్య, బాలరాజు, ఏబిడి కంపెనీ, హమాలి సంఘం తరపున మృతుని కుటుంబానికి రూ.20.వేల ఆర్థిక సాయం అందించారు.

# అంగన్వాడీలను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి

### – ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండన్న డిమాండ్



మక్తల్, సెప్టెంబర్ 19(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కొండన్న డిమాండ్ చేశారు. ఏఐటియుసి, సిఐటియు, జేఏసీ సంఘాలు ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె పిలుపులో భాగంగా మంగళవారం నాడు మఖ్తల్ మండల కేంద్రంలో అంగన్వాడీలు చేస్తున్న 9 వ రోజు సమ్మె రిలే నిరాహార దీక్షలో కొండన్న ముఖ్య అతిథిగా పాల్గొని వారి ఉద్దేశించి మాట్లాడారు. గత 48 సంవత్సరాల నుండి ఐసిడిఎస్ లో తెలంగాణ రాష్ట్రంలో 70000 మంది అంగన్వాడి ఉద్యోగులు చాలీచాలని, వేతనాలు తీసుకుంటూ పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారని అన్నారు. వీరిని రాష్ట్ర ప్రభుత్వం కట్టు బానిసల్ల వెట్టిచాకిరి చేయిస్తూ శ్రమ దోపిడికి గురి చేస్తుందని. వీరందరినీ షరతులు లేకుండా పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు బెదిరింపులు మానుకొని రాష్ట్ర జేఏసీ నాయకత్వాన్ని చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. కనీస వేతనం 26000 చెల్లించాలని, పింఛన్ ఈఎస్ఐ పీఎఫ్ వర్తింపజేసి ఇతర సదుపాయాలు కల్పించాలని కొండన్నడిమాండ్ చేశారు. గ్రాట్యూటీ అమలు చేయాలని, ఉద్యోగ విరమణ అనంతరం టీచర్లకు పది లక్షలు, ఆయలకు ఐదు లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ వయసు 65 ఏళ్లకు పెంచాలని, వారికి ఐదు లక్షల ప్రమాద బీమా అమలు చేయాలని ఉద్యోగ పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. పిల్లలకు ఐదు రూపాయలు, గర్భిణులు బాలింతలకు పది రూపాయల చొప్పున ఆరోగ్య లక్ష్మి మెనూ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి, సిఐటియు జిల్లా నాయకులు నర్సిములు, ఆంజనేయులు, గోవింద్ రాజు అంగన్వాడీ కార్యకర్తలు మంజుల, సుజాత, అనిత, అనురాధ, రాజేశ్వరి, రాధిక, భాగ్యలక్ష్మి, బసవలింగమ్మ, వెంకటమ్మ, ఉమాదేవి, మణెమ్మ, శ్రీలత, తిరుపతమ్మ, ప్రమీల, పద్మ, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# దండుమైలారం నుండి 200మంది కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ లో చేరికలు



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 19 (తీన్మార్ న్యూస్): రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మండలంలోని దండుమైలారం గ్రామం నుండి 200 మంది కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నాయకులు, కార్యకర్తలు యువకులు ఇబ్రహీంపట్నం నియజకవర్గంలో జరిగే అభివృద్ధికి ఆకర్షితులై భారత రాష్ట్ర సమితి పార్టీలో పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సమక్షంలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో చేరారు. ఈ మేరకు ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో ముఖ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరాఠీ రాములు, మాజీ వార్డు మెంబర్ ధర్నామోని ధనలక్ష్మీ జంగయ్య, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బీర్ల వినోద్ కురుమ, బీర్ల వెంకటేష్, బీర్ల అరుణ్ కుమార్, నిట్టు రవితేజ, బీర్ల మహేష్, బీర్ల కార్తీక్ రావుల మధు, నిట్టు నర్సింహ,కుండే బీరప్ప, తుంకోజి విశ్వనాథ్, బీర్ల రాఘవేంద్ర, బీర్ల సిద్ధు,తుంకోజు మహేష్, దొప్ప రామకృష్ణ, బీర్ల భారత్, బీర్ల అజయ్, రాసురి భారత్, రావుల శివ, ధర్నామోని చంద్రశేఖర్, నాయి బ్రాహ్మణ సంగం నాయకులు దసది భిక్షపతి, అంజయ్య, ఆకుల రమేష్, జగన్నాథ్ తదితరులు ఉన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో దండుమైలారం సర్పంచ్ రవనమోని మల్లీశ్వరి జంగయ్య, గ్రామ అధ్యక్షుడు మంగ ఐలేష్, ప్యాక్స్ చైర్మన్ బిట్ల వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంగ వెంకటేష్, మాజీ సర్పంచ్ జగన్నాథ్, నిట్టు నర్సింహా, పొన్నాల జగదీష్, గుత్తికొండ ప్రకాష్, ఉక్కుల బాషా, కమటి అంజి, బీర్ల రమేష్, పొన్నాల జంగయ్య, దాసరి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# నేడే సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం సమావేశం

- జిల్లా అధ్యక్షులు గా పరిటాల రవి బాధ్యతల స్వీకరణ
- హాజరు కానున్న రాష్ట్ర కార్యవర్గం
- రామన్నపేటలో జరిగే సమావేశానికి తరలి రావాలి
- గౌడ బాంధవులకు పరిటాల పిలుపు





భువనగిరి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 19(తీన్మార్ న్యూస్): నేడు సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం సమావేశం జరగనున్నట్లు, ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులుగా పరిటాల పదవి బాధ్యతలు స్వీకరించనున్నట్లు రాష్ట్ర కార్యవర్గం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. రామన్నపేట లో జరిగే రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి జిల్లా నలుమూలల నుండి వివిధ మండలాల నుంచి గౌడ బాంధవులు తరలి రావాలని పరిటాల పిలుపునిచ్చారు. బుధవారం నాడు రామన్నపేట లోని పరిటాల ఎస్టేట్ వేదికగా, పరిటాల రవి అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు విరగోని పెంటయ్య గౌడ్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గనగాని(కలర్) సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు సింగం సత్తయ్య గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మ్యాడగొని బుచ్చయ్య గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడూరి పరుషరాం గౌడ్, బుర్ర పరుశరాం గౌడ్, మంద వెంకన్న గౌడ్, వివిధ జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, తో పాటు వివిధ జిల్లాల కమిటీ సభ్యులు, వివిధ మండలాల కమిటీల సభ్యులు హాజరు కానున్నట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు శివకుమార్ గౌడ్, విరమల్ల పరుశరాం గౌడ్, శ్రీను, కల్లూరు మహేష్ గౌడ్, తండు వెంకన్న గౌడ్, బాలగొని బాల నర్సింహా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# బోనమెత్తిన అంగన్వాడీలు

### – మద్దతు తెలిపిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు జూకంటి ప్రవీణ్ కుమార్





రాజాపేట, సెప్టెంబర్ 19(తీన్మార్ న్యూస్): అంగన్వాడీ టీచర్లు, సహాయ ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ఆందోళన 9వ రోజుకి చేరిన నేపథ్యంలో మంగళవారం రాజపేట మండల కేంద్రంలో అంగన్వాడి శ్రేణులు బోనాలతో భారీ ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. గాంధీ చౌరస్తా వద్ద మానవహారం నిర్వహించి దీక్ష శిబిరానికి చేరుకున్నారు. తాహశీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన వీరి దీక్షకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతన చట్టం అమలు చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు 10 లక్షలు, ఆయాలకు 5 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీల పట్ల ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడితే సహించేది లేదన్నారు. అంగన్వాడీలు చేపట్టిన ఉద్యమానికి అనేక వర్గాల మద్దతు ఉందన్నారు. అంగన్వాడీల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బూరుగు సప్న, అంగన్వాడీ నేతలు భాగ్యలక్ష్మి, భూలక్ష్మి, బాలలక్ష్మి, శోభ, రజిత, తదితరులు పాల్గొన్నారు.

# 60 వేల మెజార్టీతో ప్రభుత్వ విప్ విజయం ఖాయం

### – సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు రాంప్రసాద్



ఆలేరు, సెప్టెంబర్ 19(తీన్మార్ న్యూస్): రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి 60 వేల మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని ఆలేరు సర్పంచుల పోరం మండల అధ్యక్షులు బక్క రాంప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని రాఘవపురం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పల్లెకు ప్రతి గడపకు అందాయని అన్నారు. ముచ్చటగా మూడోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ కలిగే మల్లేష్,బిఆర్ఎస్ నాయకులు శీలం రామ్ రెడ్డి, శీలం మల్లారెడ్డి, ఆరె బాలరాజ్, మధ్యల నరేష్, మామిడాల బిక్షపతి, రాములు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలి

### – బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్



నకిరేకల్ ప్రతినిధి, సెప్టెంబర్ 19(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2014 ఎన్నికలలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల హామీ ఇప్పటివరకు కేసీఆర్ ప్రభుత్వం అమలు చేయలేదని ఆయన విమర్శించారు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఇళ్ల స్థలాలు ఇస్తామంటూ ప్రజాప్రతినిధుల మాటలు ప్రకటనలకే పరిమితమయ్యారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించారని ఆయన గుర్తు చేశారు. జర్నలిస్టుల సంక్షేమ నిధి , అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇల్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రత్యేక చొరవ తీసుకుని ఇక్కడి జర్నలిస్టు మిత్రులకు అన్ని సంక్షేమ పథకాలను అందించాలని ఆయన అన్నారు. లేనట్లయితే జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు అమలు చేసేంతవరకు పోరాటాలు ఉధృతం చేస్తామని, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని ఆయన హెచ్చరించారు.

# వినాయక విగ్రహ దాతగ ముస్లిం మైనార్టీ నాయకుడు



దామరచర్ల, సెప్టెంబర్ 19(తీన్మార్ న్యూస్): వినాయక చవితి సందర్భంగా దామరచర్ల గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ కమిటీ వారికి 6 అడుగుల వినాయక విగ్రహాన్ని, అదేవిధంగా హరిజనవాడలో 10 వేల రూపాయలను మరియు ఎస్సి కాలనీలో 6 వేల రూపాయలను ను ఓల్డ్ రామాలయం గణేష్ ఉత్సవ కమిటీ వారికి 3 వేల రూపాయలను దాదాపు గ్రామంలో 30 వేల రూపాయల చందాలను ప్రకటించి మత సామరస్యాన్ని చాటారు. ఈ సందర్భంగా రఫీ భాయ్ ని ఫ్రెండ్స్ యూత్ ఉత్సవ కమిటీ వారు ఆహ్వానించి శాలువాలతో సత్కరించారు. వారి వెంట సిద్ధార్థ అన్న యువసేన అధ్యక్షులు పరంగి సురేష్ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రఫీ భాయ్ ఆ గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి కులమత బేధాలు లేకుండా మానవులంతా ఒకటే అని హిందూ ముస్లిం భాయి భాయి అనే నినాదంతో ప్రతి ఒక్కరూ గణేష్ ఉత్సవాలను మంచి సంతోష ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని, ఇకపై మున్ముందు ప్రజల బాగుకై సేవ కార్యక్రమాలు చేయడానికి ముందుకు వస్తానని గ్రామ ప్రజలు తనను ఆశీర్వదించి వెన్ను దండుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనిపి రెడ్డి లచ్చి రెడ్డి, నరి, శ్రీను, మహేష్, వినోద్, తేజ, గోపి, సాయి, సంతు, నవీన్, నాని, సాయి, శరత్, ఇంతియాజ్, వంశీ, బాబి, రఫీ, జానీ, ప్రసాద్, అంబటి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ లిస్టులో అవకతవకలను సవరించండి

- తహసిల్దార్ కి వినతిపత్రం అందజేత
- మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



పెబ్బేరు, సెప్టెంబర్ 19(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మండల పరిధిలోని 30 పోలింగ్ బూతులలో చనిపోయిన వ్యక్తులను డబుల్ ఓటర్స్ ను వివాహం జరిగిన మహిళలను తీసివేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి పెబ్బేరు మండల తహశీల్దార్ లక్ష్మీ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజేంద్రప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులను, కొత్తగా వివాహం చేసుకున్న మహిళలను, ఆయా గ్రామాలలో పోలింగ్ బూత్ లలో నమోదు చేయాలని, (బి ఎల్ వో లు)అంగన్వాడి టీచర్స్ సమ్మెలో ఉన్నందున అనుకున్న పద్ధతిలో ఓటర్ నమోదు కార్యక్రమం జరగలేదని మరోసారి ప్రత్యేక శ్రద్ధ వహించి ఓటర్ లిస్ట్ లో అవకతవకలు లేకుండా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మలపల్లి మన్యం, మండల కార్యదర్శి వెంకట్రామిరెడ్డి, రాంపురం గ్రామ అధ్యక్షుడు సహదేవుడు, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు ప్రధానోపాధ్యాయుల బదిలీ

రాజాపేట, సెప్టెంబర్ 19(తీన్మార్ న్యూస్): మండలంలో గత కొన్ని సంవత్సరాలుగా చక్కటి విధులు నిర్వర్తిస్తూ ఎనలేని సేవలందించిన మండలానికి ఇన్చార్జి ఎంఈఓ గా విధులు నిర్వహిస్తున్న జంగిటి కృష్ణ తోపాటు మరో ఇద్దరూ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఇటీవల కౌన్సిలింగ్ లో బదిలీ అయ్యారు.
మంగళవారం తెలిపిన వివరాల ప్రకారం ఎంఈఓ గా ఎనలేని సేవలందించిన జంగిటి కృష్ణ కొంపెల్లికి, రఘునాథపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాయం బాల్ రెడ్డి, గూడూరు కు, మండల కేంద్రం బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మల్లెమాల తుక్కాపూర్ కు బదిలీ అయ్యారు. మండలానికి వీరు చేసిన సేవలు పట్ల వారు పని చేసిన గ్రామాల ప్రజలు, మండల ప్రజలు వారి సేవలను అభినందించారు.

# బడి పిల్లలకి అవగాహన సదస్సు








ముదిగొండ, సెప్టెంబర్ 19(తీన్మార్ న్యూస్): మండలంలోని బాణాపురం మరియు వల్లభి గ్రామనందు హై స్కూల్ లో ఏఐడి స్వచ్ఛంద సేవా సంస్థ మరియు మరియు కైలాష్ సత్యార్థి ఫౌండేషన్ వారు సంయుక్తంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లల సమస్యలపై పనిచేస్తున్నాయి. అందులో భాగంగా ముదిగొండ మండలంలో పని చేస్తున్న గ్రామాల్లో రెండు గ్రామాల్లో 18 సంవత్సరాల లోపు ఆడ పిల్లలకు 21 సంవత్సరాల్లోపు మగ పిల్లలకు పెళ్లి చేయరాధని అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో బాణాపురం సర్పంచ్ ఆవుల రమాదేవి లక్ష్మారెడ్డి, ఉపసర్పంచ్ చింతకాయల రామారావు, ఎంపీటీసీ పచ్చ సీతారాములు, హెడ్ మాస్టర్ వెంకట వీరారెడ్డి, ఇంచార్జ్ హెచ్ఎం శోభ, ఏఐడి ప్రాజెక్ట్ కౌన్సిలర్ మాధవి, ముదిగొండ మండల సిఎంఎస్ చింతమాల పాపయ్య, రెండు గ్రామాల సెక్రెటరీ లు నాగమణి, ఇంతియాజ్, వల్లభి హాస్పిటల్ పిహెచ్ఎన్ మంగతాయి, ఏఎన్ఎం, అధ్యాపకులు, పిల్లలు, గ్రామస్తులు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# 9వ రోజు కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ రిలే నిరాహారదీక్షలు



మక్తల్, సెప్టెంబరు 19(తీన్మార్ న్యూస్): మక్తల్ నియోజకవర్గ నాయకులు జె.అంజప్ప మాదిగ, మాట్లాడుతూ సెప్టెంబర్ 18 నుండి 22 వరకు జరుగు పార్లమెంటు అత్యవసర సమావేశాల్లో ఎస్ సి ల ఏబీసీడీ వర్గీకరణ బిల్లు పెట్టి బిజెపి తాను ఇచ్చిన మాట నిలబెట్టు కోవాలని అన్నారు. మాదిగల చిరకాల కోరిక ఎస్సి ల ఏబీసీడీ వర్గీకరణ, వర్గీకరణ జరిగితే తప్ప మాదిగ మాదిగ ఉపకులాల కు సమన్యాయం జరగదన్నారు. దళితులని అందరిని సమానంగా చూస్తామన్నా రాజకీయ పార్టీలు దళితులకు వర్గీకరణ చేసి సమన్యాయం చేయాలన్నారు 9వ రోజు దిక్షలు కొనసాగుతున్న రిలే నిరాహార కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి బోడి తేజ మాదిగ, బి.వెంకటేష్ మాదిగ, భీమేష్ మాదిగ, ఎచ్.వెంకటేష్ మాదిగ, బలరాం మాదిగ, జె.అరుణ్ కుమార్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల కోసం" ప్రత్యేక నిఘా విభాగం" ఏర్పాటు చేయాలి

**- కలెక్టర్ కు వినతిపత్రం అందజేత**

**- ఆల్ ఇండియా పేరెంట్స్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్**

భువనగిరి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 19(తీన్మార్ న్యూస్): జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ/ ప్రైవేటు పాఠశాలల్లో, వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాల/ కళాశాల్లో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా పిల్లల కోసం "ప్రత్యేక నిఘా విభాగం" ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ కోరారు. మంగళవారం ఆయన జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొడారి వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో అధికారులు, ఉపాధ్యాయులు, మరియు సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా అనేకమంది పిల్లలు బడికి వెళ్ళకుండా బిక్షాటన చేస్తూ, బాల కార్మికులుగా మారుతూ, మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారని అన్నారు. బడి బయటి పిల్లలు పేదరికం తో, నిరక్షరాస్యత తో దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని ఆయన తెలిపారు. చిన్నతనం నుండే మద్యం, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలుగా మారిన పిల్లలు,



వాటిని కొనుగోలు చేయుటకు డబ్బు లేని సమయంలో చిన్న చిన్న దొంగతనాలకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు. పిల్లల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని పిల్లలపై నిఘా పెంచుతూ, "ప్రత్యేక విభాగాన్ని" ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

బడి బయటి పిల్లలను బడిలో చేర్పించుటకు, బాల కార్మిక వ్యవస్థను, బాల్య వివాహాలు నిర్మూలించు టకు, పిల్లలు మత్తు పదార్థాలకు బానిసలుగా మారకుండా ఉండుటకు స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధి కారి నారాయణ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# అంగన్వాడీలను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి

**- సిఐటియు జిల్లాకు కన్వీనర్ గోవింద్ రాజ్**

**- సిపిఎం పార్టీ జిల్లా నాయకులు భరత్ కుమార్ డిమాండ్**



మక్తల్, సెప్టెంబర్ 19(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కొండన్న డిమాండ్ చేశారు. ఏఐటియుసి, సిఐటియు , జేఏసీ సంఘాలు ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె పిలుపులో భాగంగా మంగళవారం నాడు మఖ్తల్ మండల కేంద్రంలో అంగన్వాడీలు చేస్తున్న 9 వ రోజు సమ్మె రిలే నిరాహార దీక్షలో కొండన్న ముఖ్య అతిథిగా పాల్గొని వారి ఉద్దేశించి మాట్లాడారు. గత 48 సంవత్సరాల నుండి ఐసిడిఎస్ లో తెలంగాణ రాష్ట్రంలో 70000 మంది అంగన్వాడి ఉద్యోగులు చాలీచాలని వేతనాలు తీసుకుంటూ పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారని అన్నారు. వీరిని రాష్ట్ర ప్రభుత్వం కట్టు బానిసల్ల వెట్టిచాకిరి చేయిస్తూ శ్రమ దోపిడికి గురి చేస్తుందని. వీరందరినీ షరతులు లేకుండా పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు బెదిరింపులు మానుకొని రాష్ట్ర జేఏసీ నాయకత్వాన్ని చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. కనీస వేతనం 26000 చెల్లించాలని, పింఛన్ ఈఎస్ఐ పీఎఫ్ వర్తింపజేసి ఇతర సదుపాయాలు కల్పించాలని కొండన్నడిమాండ్ చేశారు. గ్రాట్యూటీ అమలు చేయాలని, ఉద్యోగ విరమణ అనంతరం టీచర్లకు పది లక్షలు, ఆయలకు ఐదు లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ వయసు 65 ఏళ్లకు పెంచాలని, వారికి ఐదు లక్షల ప్రమాద బీమా అమలు చేయాలని ఉద్యోగ పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. పిల్లలకు ఐదు రూపాయలు, గర్భిణులు బాలింతలకు పది రూపాయల చొప్పున ఆరోగ్య లక్ష్మి మెనూ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి, సిఐటియు జిల్లా నాయకులు నర్సిములు, ఆంజనేయులు, గోవింద్ రాజు అంగన్వాడీలు మంజుల, సుజాత, అనిత, అనురాధ, రాజేశ్వరి, రాధిక. భాగ్యలక్ష్మి, బసవలింగమ్మ, వెంకటమ్మ, ఉమాదేవి, మణెమ్మ, శ్రీలత, తిరుపతమ్మ, ప్రమీల, పద్మ, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో వైద్య శిబిరాలను ఏర్పాటు చెయ్యాలి

**- పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు**

పాలేరు, సెప్టెంబర్ 19(తీన్మార్ న్యూస్): నేలకొండపల్లి మండలంలోని ప్రతి గ్రామాలలో వైద్య శాఖ ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయాలనీ పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారికి న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు పగిడి కత్తుల రామదాసు కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఇంటికో జ్వర పీడితులు ఉన్నారని వారి కోసం వెంటనే శిబిరాలు ఏర్పాటు చేసి ఆదుకోవాలని కోరారు. లేనిపక్షంలో తీవ్ర



ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# మహిళా బిల్లును స్వాగతిస్తున్నాం

**ప్రపంచ మానవ హక్కుల సంఘం చైర్మన్ సుబ్బారెడ్డి**

హైదరాబాద్, సెప్టెంబర్ 19 (తీన్మార్ న్యూస్): 2010లో రాజ్యసభలో మహిళా బిల్లు ఆమోదం పొంది, లోక్‌సభలో ఆమోదం లభించక గత 13 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న చట్టసభలలో మహిళా రిజర్వేషన్ బిల్లును నారీశక్తి వందన్ పేరుతో ఈనెల 19వ తేదిన భారత ప్రధాని నరేంద్ర మోడీ చొరవతీసుకొని లోక్‌సభ లో ప్రవేశపెట్టడాన్ని స్వాగతిస్తున్నామని ప్రపంచ మానవ హక్కుల సంఘం చైర్మన్ సుబ్బారెడ్డి అన్నారు. త్వరలో లోక్‌సభ, రాజ్యసభల ఆమోదంతో అమలులోకి రావడం ద్వారా వేలాదిమంది మహిళలు పార్లమెంటులో, శాసనసభలలో ప్రాతినిధ్యం పొందుతారన్నారు. ప్రస్తుతం భారతదేశం చట్టసభలలో మహిళల ప్రాతినిధ్యంలో ప్రపంచంలో క్రిందినుండి 20వ స్థానంలో ఉన్నామన్నారు. రౌండా, క్యూబా, నికరాగువా, మెక్సికో, న్యూజిలాండ్ దేశాల చట్టసభలలో మహిళలు 50 శాతానికి మించి ఉన్నారని మనదేశంలో 15 శాతం లోపుగా ఉండడం శోచనీయం అన్నారు. 2029 నుండి దేశవ్యాప్తంగా చట్టసభలలో మహిళల ప్రాతినిధ్యం 33 శాతం అమలుకానుందని, హర్షం వ్యక్తం చేశారు. 73, 74వ రాజ్యాంగ సవరణ ద్వారా స్థానిక ప్రభుత్వాలలో 33 శాతం మహిళ రిజర్వేషన్ ఉండడం వలన 7 లక్షల మంది మహిళలు నాయకత్వ స్థానాలలోకి వచ్చారని



అన్నారు. తత్ఫలితంగా మహిళాసాధికారికత సాధ్య మౌతుందని తెలిపారు. 128వ రాజ్యాంగ సవరణ ద్వారా మహిళా బిల్లు అమలులోకి వస్తే ప్రస్తుతం లోక్‌సభ లో ఉన్న 82 మంది మహిళలు 181 మందికి చేరుతారని వివరించారు. అన్ని రాజకీయ పార్టీలు సమైక్యంగా మహిళా రిజర్వేషన్ బిల్లును లోక్‌సభ, రాజ్యసభలో ఆమోదిస్తారని ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. గత రెండు దశాబ్దాలుగా ఉన్న మహిళల స్వప్నం సాకారం అవుతుందని పేర్కొన్నారు.

# జోగ్యానాయక్ మరణం బాధాకరం

**అంతిమ యాత్రలో పాల్గొన్న సబ్ రిజిస్ట్రార్ తస్లీమా**



గోరికొత్తపల్లి, సెప్టెంబర్ 19 (తీన్మార్ న్యూస్): జోగ్యానాయక్ మరణం బాధాకరమని, సర్వర్ చారిటబుల్ ట్రస్టు & ఫౌండేషన్ వ్యవస్థాపకులు, మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. గోరికొత్తపల్లి మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామ పెద్ద మనిషి భానోత్ జోగ్యానాయక్ అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న తస్లీమా మంగళవారం ఆయన అంతిమ యాత్రలో పాల్గొని, శోక సముద్రంలో ఉన్న ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. జోగ్యానాయక్ మరణం బాధాకరమని, పెద్ద మనిషిగా గ్రామ సమస్యలను పరిష్కరిస్తూ, నలుగురి తలలో నాలుకలా నిలిచిన వారి మరణం గ్రామానికి తీరని లోటని తస్లీమా అన్నారు.

# మడ అడవులకు రక్షణ కరువు

కాకినాడ : సముద్ర తీరం కోతకు గురి కాకుండా కాపాడడంలోనూ, ఎన్నో రకాల జలచరాలకు ఆశ్రయం ఇవ్వడంలోనూ, ప్రకృతి సమతుల్యతను కాపాడడంలోనూ కీలక పాత్ర వహిస్తున్న మడ అడవులకు రక్షణ కరువైంది. కొందరు రాజకీయ నాయకుల స్వార్థ ప్రయోజనాలు, అక్రమార్కుల స్వప్రయోజనాలు, అధికారుల నిర్లక్ష్యం వెరసి వాటి సంరక్షణ ప్రశ్నార్థకంగా మారింది. సహజంగా ఏర్పడి, విస్తరించిన ఈ మడ అడవులు జిల్లా తీరప్రాంతానికి రక్షణ కవచంలా ఉన్నాయి. వీటిని సంరక్షించాలని, ఎన్‌జిటి ఆదేశాలు పూర్తి స్థాయిలో అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు. నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా 2020లో కాకినాడ నగరంలో సుమారు 31 వేల మందికి ఇళ్ల స్థలాల కోసం దుమ్ములపేటలో యాంకరేజ్ పోర్టుకు చెందిన 116 ఎకరాలను ప్రభుత్వం సేకరించింది. అధికార పార్టీ నేతల ఒత్తిళ్లకు తలొగ్గి అధికారులు ఏకపక్షంగా వ్యవహరించి రూ.16 కోట్లు ఖర్చు చేసి ఈ స్థలాలను చదును చేశారు. అక్కడ మడ భూములున్నాయని, వాటిని ధ్వంసం చేసి మట్టి వేస్తున్నారని పర్యావరణవేత్తలు అప్పట్లో జాతీయ హరిత ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు చేశారు. 2020 మేలోనూ, 2021 జూన్‌లోనూ చెన్నరు నుంచి వచ్చిన ఎన్‌జిటి నిపుణులు శాటిలైట్ చిత్రాల ఆధారంగా చదును చేసిన మొత్తం భూమిలో 58 ఎకరాలను మడ భూములుగా తేల్చారు. నరికేసిన మడ చెట్లను తిరిగి పునరుద్ధరించాలని, మడ భూములను యథాస్థితికి తీసుకురావాలని 2022 సెప్టెంబరు 28న ఎన్‌జిటి ఆదేశాలు ఇచ్చింది. అధికారుల తప్పును ఎత్తి చూపుతూ రాష్ట్ర ప్రభుత్వానికి రూ.5 కోట్ల జరిమానా విధించింది. ఎన్‌జిటి ఆదేశాల మేరకు చదును చేసిన స్థలంలో మొత్తం మట్టిని తొలగించి మడ భూములను యథాస్థితికి తేవాల్సి ఉంది. ఇవేమీ పట్టించుకోకుండా కప్పి ఉంచిన మట్టిపైనే మొక్కలను నాటారు. దాదాపు పది వేల మొక్కలను నాటి వాటిని సంరక్షిస్తున్నామంటూ అధికారులు ఎన్‌జిటికి నివేదిక ఇచ్చారు. వాస్తవానికి నాటిన మొక్కల్లో 50 శాతానికిపైగా ఎండిపోయి దర్శనమిస్తున్నాయి. గోదావరి పాయల నుంచి వచ్చే మంచినీరు, సముద్రం నుంచి వచ్చే ఉప్పునీరు సహజ సిద్ధంగా కలిసే చోట మాత్రమే మడ మొక్కలు పెరుగుతాయని పర్యావరణవేత్తలు అంటున్నారు. వేసిన మట్టిని పూర్తిగా తొలగించి సముద్రం, గోదావరి



పాయల్లో నీరు ఇక్కడికి వచ్చేలా చేసి మడ మొక్కలు పెరిగేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది. అధికారులు ఎన్‌జిటి ఆదేశాలను పట్టించుకోవట్లేదని పర్యావరణవేత్తలు ఆరోపిస్తున్నారు. విస్తీర్ణంలో దేశంలోనే రెండో అతిపెద్ద మడ అడవులుగా విస్తరించి ఉన్న కోరంగి మడ అడవులకు నానాటికీ రక్షణ కరువవుతోంది. ఈ ప్రాంతాన్ని 1978లోనే వన్యప్రాణి అభయారణ్యంగా గుర్తించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా 332.66 చదరపు కిలోమీటర్ల మేర మడ అడవులు విస్తరించగా, 235.7 చదరపు కిలోమీటర్ల పరిధిలో కోరంగి మడ అడవులు ఉన్నాయని అటవీ శాఖ లెక్కలు చెబుతున్నాయి. సమీపంలోని ఆక్వా ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా వస్తున్న వ్యర్థ నీటిని నేరుగా డ్రెయిన్లలోకి వదులుతున్నారు. ఈ నీరు మడఅడవుల్లోకి చేరడంతో మొక్కలు నాశనం అవుతున్నాయి. ఇక్కడ పెద్ద ఎత్తున నాటు సారా తయారీ జరుగుతోంది. నాటుసారా స్థావరాల ఏర్పాటు కోసం కొందరు అక్రమార్కులు మడ చెట్లను విచ్చలవిడిగా ధ్వంసం చేస్తున్నారు. దీనిపై అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు ఉన్నాయి. అల్లవరం మండలం నక్కా రామేశ్వరం, రెబ్బనపల్లి, సామంతకుర్రు గ్రామాల తీర ప్రాంతంలో పెద్ద ఎత్తున మడ అడవులు విస్తరించి ఉన్నాయి. కొందరు అక్రమార్కులు మడ చెట్లను నరికి అనధికారంగా ఆక్వా చెరువులను తవ్వి ఎక్కడకక్కడ గట్లు వేయడంతో వరద ప్రవాహం సముద్రంలోకి వెళ్లకుండా పొలాలపై ప్రభావం చూపుతోంది. ఈ మండలంలో దాదాపు ఆరు వేల ఎకరాల్లో ఆక్వా సాగు జరుగుతోంది. సుమారు వెయ్యి ఎకరాల్లో సాగుకు అనుమతులు లేవని మత్స్య శాఖాధికారులు చెబుతున్నారు.

# స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలి



గద్వాల : ఊర్లను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దడానికి అధికారులు, ఎంపీడీవోలు కృషి చేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ - 2022-23 పీర్ వెరిఫికేషన్‌పై ఒక రోజు అవగాహన, శిక్షణపై కలెక్టరేట్ సమావేశపు హాలులో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల వారీగా పీర్ వెరిఫికేషన్ సర్వేను త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. ఫీడర్ ఛానల్ (కెనాల్) పనులను అవసరం మేరకు గుర్తించి, వారంలోపు నివేదికలు అందించాలని చెప్పారు. ఇందుకు సంబంధించిన ఎస్టిమేషన్ ట్యాం కులు తదితర వివరాలు ఇవ్వాలన్నారు. గ్రామాలలో ప్రకృతి వనాలు ఎన్ని ఉన్నాయి, హరితహారం కార్యక్రమం నిర్వహణకు ముందే ప్రణాళికను తయారు చేసుకొని నీటి పారుదల ఉన్న ప్రాంతాల్లో మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మొక్కలు నాటడానికి ప్రణాళికను సిద్ధం చేసుకొని రిజర్వాయర్ల వెంట పెద్ద మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మొక్కలు నాటేందుకు స్థలాలను గుర్తించి ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. ఇందుకు ఎంపీడీవోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. ప్రకృతి వనాలను పర్యవేక్షించి పెద్దమొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. కేటీదొడ్డి, ఉండవల్లి, గట్టు మండలాల్లో ప్రతీ బుధవారం సమావేశాలు ఏర్పాటు చేసి ఉపాధి హామీ కింద పెద్ద ఎత్తున మొక్కలు నాటాలన్నారు. అలంపూర్ చౌరస్తా నుంచి దేవాలయానికి వెళ్లే ప్రధాన రహదారి వెంట మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సెగ్రిగేషన్ షెడ్లలో వెదురు కంచెను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. షెడ్లలో కంపోస్ట్ ఎరువులు తయారు అవుతున్నాయా, ప్రతీ ఇంటికి నల్లా కనెక్షన్, మరుగుదొడ్డు ఉన్నాయా అని తెలుసు కున్నారు. అంతకుముందు క్రీడలపై మాట్లాడుతూ ముఖ్యమంత్రి–2023కి సంబంధించి క్రీడా పోటీలు నిర్వహించేందుకు ప్రణాళికను తయారు చేయాలని ఆదేశించారు. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు పోటీలు నిర్వహించి విజేతలకు ప్రైజ్ మనీ ఇవ్వ నున్నట్లు కలెక్టర్ తెలిపారు. అందుకు మండల కమిటీ ఏర్పాటు చేయాలని, ఎంపీడీవో,జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, ఎంపీపీ, తహసీల్దార్, ఎంఈవో, ఎస్ఐ,మునిసిపల్ కౌన్సిల్ సభ్యులు కమిటీలో ఉంటారని చెప్పారు. మహిళలు, పురుషులు ఈ పోటీల్లో పాల్గొనే లా చూడాల న్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, డీఆర్‌డీఏ ఉమాదేవి, ఎస్సీ కార్పొ రేషన్ ఈడీ రమేష్‌బాబు, పాల్గొన్నారు.

# దేవుడి మాన్యాలకు దిక్కెవరు..?



దుత్తలూరు:దుత్తలూరు మండలం నందిపాడులో పురాతన దేవాలయమైన రామలింగేశ్వరస్వామికి వివిధ ప్రాంతాల్లో సుమారు 70 ఎకరాలకు పైగా మాన్యం భూములున్నాయి. దేవాలయానికి విస్తారంగా భూములున్నా ధూపదీపాలు కరవయ్యాయి. గ్రామస్థులే వాటి నిర్వహణ చూసుకుంటున్నారు. ఆలయానికి భూములున్నా ఆక్రమణలో ఉన్నాయి. కొంత మంది భూములను ఆక్రమించుకుని గత కొన్నేళ్లుగా సాగుచేసుకుంటున్నారు. కలిగిరి మండలంలోని చిన్నఅన్నలూరు పంచాయతీపరిధిలోని వేణుగోపాలస్వామి ఆలయానికి 418 ఎకరాల మాన్యం భూములున్నాయి. ప్రతిఏటా ఈ భూముల్లో కొన్నింటికి మాత్రమే వేలం నిర్వహిస్తున్నారు. చాలా భూమి అన్యాక్రాంతమవడంతో వేలం నిర్వహించడం లేదు. ఆలయానికి ఆలనా పాలన కరవైంది. అన్యాక్రాంతమైన భూములను అధికారులు పట్టించుకుంటున్న దాఖలాలు లేవు. సీతారామపురంలోని రామలింగేశ్వరస్వామి ఆలయానికి మొత్తం 209.29 ఎకరాల భూమి ఉంది. సుమారు 50 ఎకరాల మేకు స్థానిక రైతులు సాగుచేసుకుంటున్నారు. వాటికి ఎలాంటి కౌలు చెల్లించడంలేదు. వందల ఎకరాల్లో భూములన్నా దాతలు, భక్తుల సహకారంతో ధూపదీపాలు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దాతలు ముందుకొచ్చి ప్రస్తుతం ఆలయానికి అభివృద్ధి పనులు చేపట్టారు. పరిస్థితి పైన పేర్కొన్న దేవాలయాల్లోనే కాదు... జిల్లా వ్యాప్తంగా అనేక చోట్ల నెలకొంది. ప్రజలు కష్టాల్లో ఉన్నపుడు ప్రతి ఒక్కరికీ గుర్తుకొచ్చేది దేవదేవుడే. మన సమస్యలను తీర్చాలని కోరుతూ ఆలయాలకు వెళతాం. కాసేపు స్వామి ముందు కూర్చొని సమస్యలు పరిష్కరించాలని రెండు చేతులెత్తి వేడుకుంటారు. ఐతే ఆ దేవుడి కష్టాలను మాత్రం ఎవరూ చూడటం లేదు. అన్యాక్రాంతమైన భూములను అధికారులు పట్టించుకుంటున్న దాఖలాలు లేవు. సీతారామపురంలోని రామలింగేశ్వరస్వామి ఆలయానికి మొత్తం 209.29ఎకరాల భూమి ఉంది. సుమారు 50 ఎకరాల మేకు స్థానిక రైతులు సాగుచేసుకుంటున్నారు.

# సెస్ బకాయిలు చెల్లించాలి



శ్రీకాకుళం : జిల్లాలోని ప్రభుత్వ శాఖలు కార్మిక శాఖకు చెల్లించాల్సిన సెస్ బకాయిలను తక్షణమే చెల్లించేలా సంబంధిత శాఖాధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.రాజేశ్వరి అన్నారు. బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యాక్ట్, వెల్ఫేర్ సెస్ యాక్టు, వెల్ఫేర్ సెస్ రూల్స్‌పై జిల్లా అధికారుల సమన్వయ కమిటీ సమావేశం ఆర్‌డిఒ బి.శాంతి అధ్యక్షతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పై చట్టాల్లోని నిబంధనల మేరకు ప్రభుత్వ, ప్రభుత్వేతర భవన నిర్మాణాలు, కట్టడాల్లో ప్రభుత్వానికి ఒక శాతం సెస్ చెల్లించాల్సి ఉన్నా, కొన్ని శాఖలు ఇప్పటివరకు చెల్లించలేదన్నారు. సెస్ చెల్లించని వారు అపరాధ రుసుము కూడా చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. జిల్లాలో రూ.1,12,47,496 సెస్ చెల్లించాల్సి ఉండగా, ఇప్పటివరకు రూ.49,10,654 చెల్లించినట్లు వివరించారు. మిగిలిన బకాయిలను వెంటనే చెల్లించేలా అధికారులు దృష్టిసారించాలన్నారు. కార్మిక శాఖ ఉప కమిషనర్ ఎస్.డి.వి ప్రసాదరావు మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రభుత్వేతర భవన నిర్మాణాలు, ఇతర కట్టడాలన్నీ నమోదు కావాల్సి ఉందన్నారు. జిల్లాలో చాలా నిర్మాణాలున్నా నాలుగు వేల భవనాలు మాత్రమే నమోదయ్యాయని తెలిపారు. ప్రతి కట్టడంలో ఉపయోగించే కార్మికుల్లో వారి సంక్షేమం కోసం ఒక శాతం సెస్ ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉందన్నారు.

# మనిషి ఎదుగుదలలో పాఠశాల విద్య కీలకం

మనిషి ఎదుగుదలలో పాఠశాల విద్య కీలకమైనది. అందుకే దీనిని సాధారణ విద్యగా భావించి ప్రతి ఒక్కరూ పాఠశాల విద్యను అభ్యసించాలని, అనేక దేశాలు పాఠశాల విద్యను చట్టబద్ధం చేశాయి. 'అందరికీ విద్య'ను సార్వత్రికం చేశాయి. అయితే దురదృష్టవశా త్తు కరోనా మహమ్మారివల్ల అనేక రంగాలతోపాటు విద్యారంగం కూడా సంక్షోభానికి గురైంది. పాఠశాల విద్యలో ప్రధానంగా పిల్లల మౌలి క సామర్థ్యాలు అనగా చదువగలగడం, అర్థం చేసుకోవడం, సొంతంగా రాయగలగడం, చతుర్విధ ప్రక్రియలు చేయగలగడం వంటివి కనిష్ట స్థాయికి పడిపోవడం ఆందోళనకు గురిచేసింది. ఇలాంటి సంక్షోభిత వాతావరణంలోనే ప్రారంభమైన 2021–22 విద్యా సంవత్సరంలో పాఠశాల విద్యాశాఖ 'అభ్యసన పునరుద్ధరణ' కన్నా పాఠశాలలు సక్రమంగా నడవడం, విద్యార్థులను బడులకు రప్పించడం, తమ పిల్లలను తల్లిదండ్రులు బడులకు పంపడం పట్ల నమ్మకం పెంపొందించడం మీద దృష్టిపెట్టింది. ఈ క్రమంలోనే 2022 జనవరిలో కరోనా మూడవసారి 'ఒమిక్రోన్' పేరుతో విరుచుకపడడం పరిస్థితిని మళ్ళీ మొదటికి తెచ్చింది. ఈ సమయంలోనే దార్శనికుడు, సందర్భోచిత, సమయానుకూల చర్యలు చేపట్టే ధీరోదాత్తుడు అయిన మన ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు 1 నుంచి 8వ తరగతి వరకు ప్రభు త్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించడం, మరోవైపు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపర్చడం కోసం 'మన ఊరు–మన బడి'/'మన బస్తీ–మన బడి' కార్యక్రమం ద్వారా ప్రభుత్వ బడుల ముఖచిత్రాన్ని మార్చి, పునర్వైభవ స్థితికి చేర్చడానికి శ్రీకారం చుట్టడం 'చీకట్లో దీపం'లాగా అనిపించింది. ఇందుకనుగుణంగా ద్వి భాష అనగా ఆంగ్ల, మాతృభాషతో కూడిన వాచకాల రూపకల్పన జరిగింది. విశ్వవిద్యాలయం సహకారంతో రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణాసంస్థ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు 5 వారాల పాటు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. 2021 నవంబర్‌లో 'పిల్లల అభ్యసన స్థాయుల'గురించిన జాతీయ సర్వే, ప్రథం సంస్థ నిర్వహించిన సర్వేలు విద్యార్థుల అభ్యసనస్థాయులు అత్యంత ఆందోళన కలిగించే విధంగా ఉన్నాయని ప్రకటించడం గమనార్హం. కానీ 2022–23 విద్యాసంవత్సరం ముగిం పు రోజైలైన ఏప్రిల్ 22,24 తేదీల్లో వికారాబాదు, ఆసిఫాబాదు జిల్లాల్లో, పాఠశాలల సందర్శన అనంతరం కలిగిన అనుభూతుల నేపథ్యం లో గుండెలోతుల్లోంచి వచ్చిన అభిప్రాయాలను పంచుకోవాలని అనిపించింది. అడవిమధ్య, అందమైన ప్రకృతి మధ్యలో ఉన్న ఒక కుగ్రా మం 'సావర్‌ఖేడా'. అసిఫాబాదునుంచి 25 కి. మీ. దూరంలో 'ఖెరిమెరి'కి వెళ్ళే ప్రధాన రహదారి



నుంచి 5కి.మీ. దూరంలో రోడ్డు సౌకర్యం కూ డా పూర్తిగాలేని గ్రామం అది. ఏప్రిల్ 24న ఆ గ్రామంలో కల్మషంలేని స్వచ్ఛమైన ప్రజల మ ధ్య చిన్నారుల ఆటపాటలు, చదువు సంధ్యల ప్రదర్శనకు 'సర్కారు బడి' వేదికగా నిలిచింది. 150 మంది విద్యార్థులతో కళకళలాడుతున్న సర్కారుబడి 'సావర్ ఖేడా' ప్రాథమిక పాఠశా ల. ఆ బడి ప్రధానోపాధ్యాయుడు 'కదెర్ల రంగయ్య'. ఆయన స్వతహాగా విధి నిర్వహణకు కం కణబద్ధుడు. 'రంగయ్య' సారుకు, 'తొలిమెట్టు' కార్యక్రమం 'వెదుకుతున్న తీగ' కళ్ళ ముందు కనిపించినట్టు ఒక స్పష్టమైన లక్ష్యంతో తన విద్యార్థులను తీర్చిదిద్దడానికి తోడ్పడ్డది. ఏప్రిల్ 24న పాఠశాల చివరిదినం. సావర్‌ఖేడా గ్రామంలో సాయంత్రం 5 గంటలనుంచి రాత్రి 10 గంటల వరకు 'తొలిమెట్టు' కార్యక్రమం ద్వారా 1–5వ తరగతుల విద్యార్థులు సా ధించిన ప్రగతిని ఆ గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, తల్లిదండ్రులు, విద్యాశాఖ ఉన్నతాధి కారుల ముందు ప్రదర్శించడానికి 'పిల్లల ప్రగతి ప్రదర్శన'ను ఒక బహిరంగ కార్యక్రమంగా ని ర్వ హించారు. విద్యాశాఖ సంచాలకురాలు దే వసేన, జిల్లా కలెక్టర్ హేమంత్, అదనపు కలెక్ట రు చాహత్‌వాజ్‌పేయ్, జిల్లా విద్యాశాఖాధికా రి అశోక్, సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్ ప్రతినిధి సు రేశ్ ఘట్టమనేనితోపాటు నేనూ పాల్గొన్నాము. పిల్లలు ఆంగ్లంలో మాట్లాడడం, తెలుగులో రాసిన కవితలు చదువడం, పద్య పఠనం చేయడం, గణిత నాటక ప్రదర్శన, పిల్లల బాహ్య పఠన కార్యక్రమాలతో పాటు వారు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆశ్చర్యచకితులను చేయడంతోపాటు, ప్రభుత్వ పాఠశాలల్లో చోటుచేసుకున్న ఒక నిశ్శబ్ద విప్లవాన్ని కళ్ళకు కట్టినట్టుగా ఆవిష్కరింపచేసింది. గ్రామస్థులు, తల్లిదండ్రులు, ఎస్ఎంసీ. సభ్యు లు, సర్పంచ్ ఇలా అందరూ కల్సి సుమారు రెండు లక్షల ఖర్చుతో సొంతంగా తమ బడికోసం, తమ పిల్లల ప్రదర్శన కోసం ఆ గ్రామం లో నడుం బిగించారంటే, కారణం 'ప్రభుత్వ పాఠశాలల్లో' రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల ఫలితమని చెప్పక తప్పదు. 'రంగయ్య' మాస్టారు లాంటి వారి కృషి ఉన్నప్పటికీ, ఇలాం టి ఎంతో మంది ఉపాధ్యాయుల కృషిని, వారి అంకిత భావాన్ని సమాజానికి తెలియచేయ డం లో తొలిమెట్టు కార్యక్రమం ప్రధానమైన ది. తొలిమెట్టు' కార్యక్రమంలో పిల్లల ప్రగతి ప్రదర్శన ఒక ముఖ్యమైన అంశం. దీన్ని ప్రతి మాసంలో 3వ శనివారం రోజు 'పీటీఎం.' స మావేశాల్లో నిర్వహిస్తున్నారు. ఏప్రిల్ 24న వి ద్యా సంవత్సరం చివరి రోజున రాష్ట్రంలో అన్ని పాఠశాలల్లో సమావేశాలు నిర్వహించి 'పిల్లల ప్రగతి ప్రదర్శన' జరపాలని, వారికి ప్రోగ్రెస్ కార్డులు ఇవ్వాలని, రాబోయే సంవత్సరంలో పాఠశాలల్లో ఎలాంటి కార్యక్రమాలు నిర్వహిం చి పిల్లల విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తారో వివరించి ఒక అర్థవంతమైన వీడ్కోలు సమావేశం ద్వారా విద్యా సంవత్సరానికి ముగింపు నివ్వాలని విద్యాశాఖ పిలుపునిచ్చింది. రాష్ట్ర వ్యాప్తం గా విద్యాశాఖాధికారులందరూ గ్రామాలకు/పాఠశాలలకు తరలివెళ్ళిన అద్భుతదృశ్యమిది. ఏప్రిల్ 22న వికారాబాదు జిల్లా 'గొట్టిముక్కల' గ్రామం పాఠశాల అనుభవం కూడా! ఆ రోజు జిల్లా విద్యాశాఖాధికారి రేణుకతోపాటు మండల విద్యాధికారులు, మండల నోడల్ అధికారులు, స్కూల్ కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయులతోపాటు రాష్ట్ర స్థాయి విషయ నిపుణుల బృం దం సహచరుడు వీరేశంతో కలిసి సమీక్షలో పాల్గొన్నాను. 'తొలిమెట్టు' కార్యక్రమంవల్ల పాఠశాలల్లో ఒక ఉత్సాహభరితమైన వాతావరణం నెలకొన్నదని, ఉపాధ్యాయులు మంచి ఫలితాల సాధనకు కృషి చేస్తున్నారని తెలపడం విద్యాశాఖలో 'నాణ్యతా ఉద్యమం' చాప కింద నీరులా ప్రవహిస్తున్న తీరును బయటపెట్టింది. అందరూ కలిసి స్వచ్ఛందంగా పిల్లలు నేర్చుకున్న దానిని వేసవి సెలవుల్లో మరిచిపోకుండా చేయడానికి 'వేసవి పఠన శిబిరాల'ను నిర్వహించడానికి పూనుకొన్నారు. అందుకు ప్రణాళికలు వేసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో గు ణాత్మక విద్య గురించి క్షేత్రస్థాయిలోని ఉపాధ్యాయులు, అధికారులు సమష్టిగా, స్వచ్ఛందంగా ముందుకు రావడమనేది శుభపరిణామం, అభినందనీయం కూడా!. స్తబ్ధత, నైరాశ్యంతో ఉన్నవారిలో సైతం పునరుత్తేజాన్ని, ఉత్సాహాన్ని నిం పి వారిని పిల్లల చదువుల గురించి పునరం కితులయ్యేలా చేయడంలో 'తొలిమెట్టు' విజయవంతమైందని చెప్పవచ్చు. విద్యాశాఖలోని వారిని ఒక్కతాటి మీదకు తీసుకొని రావడానికి, శాయశక్తులా, పాజిటివ్ వైఖరితో పనిచేసేలా ప్రేరేపించడానికి, ఉద్యుక్తులయ్యేలా చేయడానికి 'తొలిమెట్టు' ఒక బాట వేసిందని చెప్పక తప్పదు.

## ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి



సిరిసిల్ల : ఆశావర్కర్ల అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని సీపీఎం మూషం రమేష్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ కోరారు. సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు, సీపీఐ, సీఐటీయూ నాయకులు అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్‌కు వినతిపత్రం అందజేశారు.

అనంతరం వారు మాట్లాడారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి(డీఎంహెచ్‌వో)సు మన్ మోహన్‌రావుకు వినతిపత్రం ఇవ్వడానికి ఆశా వర్కర్లతో కలసి వెళ్లామని, జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి మీటింగ్‌లో ఉన్నారని తెలియడంతో ఆయన కోసం కార్యాలయం వద్దే గంట సేపు వేచి ఉన్నామని అన్నారు. మీటింగ్ ముగించుకొని వచ్చిన జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారికి వినతిపత్రం ఇవ్వడానికి ప్రయత్నించగా తీసుకోలేదని, వినతిపత్రాన్ని ఫిర్యాదుల డబ్బాలో వేసి వెళ్లాలని అవమానించారని వాపోయారు. సిబ్బందిని పిలిపించి బయటకు నెట్టివేసేందుకు ప్రయత్నించారన్నారు.

## దళితబంధును సద్వినియోగం చేసుకోవాలి

చంపాపేట: సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళితబంధు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. హస్తినాపురం డివిజన్ నందనవనానికి చెందిన అనితకు దళితబంధు పథకం కింద మంజూరైన రూ. 10లక్షలతో ఏర్పాటు చేసిన నికిత బోటిక్, సారీస్ షాప్‌ను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళితబంధు పథకం చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు. దళితబం ధు పథకం అనేది ఎస్సీల సాధికారిత కోసం టీఎస్ ప్రభుత్వం రూపొందించిందని అన్నారు. మంజూరైన డబ్బులతో పరిశ్రమలు, ఉపాధి, వ్యాపార మార్గాన్ని ఎంచుకొని లబ్ధిపొందాలని కోరారు.

# పశు సంపద పెంపు.. ఆదాయానికి దన్ను..

ఉట్నూర్, : వ్యవసాయంపై ఆధారపడే గిరిజన రైతులకు మరింత ఆదాయం పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నది. ఇందులో భాగంగా ఐ టీడీఏ ఆధ్వర్యంలో . ఫలితంగా వచ్చే ఆదాయంతో గిరిజన రైతులను ఆర్థికంగా బలోపేతం చేయాలని యోచిస్తున్నది. ఇందుకోసం విజయ డెయిరీతో ఐటీడీఏ సంయుక్తంగా ముందుకు సాగుతున్నది. పశువుల పెంపకానికి అవసరమయ్యే దాణ, గడ్డి విత్తనాలు అందిస్తూ గిరిజన రైతులకు పాడి పరిశ్రమ అభివృద్ధికి ఉచిత శిక్షణ ఇవ్వనున్నది. ఇందుకోసం ఉమ్మడి జిల్లాలోని 30 గ్రామాలను పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపికచేసింది. గిరిజన రైతులకు బ ర్రెలను అందించనున్నారు. ఒక్కో గ్రామానికి కనీసం 300 లీటర్ల సేకరణ లక్ష్యంతో ముందుకు సా గుతున్నారు. మొత్తానికి గిరిజన రైతులకు ఉపాధి దొరకడంతో పాటు ఏజెన్సీలో పాడి పరిశ్రమ అభివృద్ధికి దోహదపడనున్నది. ఏజెన్సీలో నీటి ప్రాజెక్టులు లేనందున వర్షంపై ఆధారపడి పంటలు పండించే రైతులకు ఇది వరంగా మారనున్నది. ఏజెన్సీ ఐటీడీఏ కేంద్రమైన ఉట్నూర్‌లో పాలశీతలీకరణ కేంద్రం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇందుకోసం ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో వరుణ్‌రెడ్డి స్థానిక కుమ్రంభీం ప్రాంగణంలో స్థలంతో పాటు నిధులు కేటాయించారు. పాల శీతలీకరణ కేంద్రం నిర్వహణ, ఉట్నూర్ చుట్టుపక్కల 20 గ్రామాల నుంచి కనీసం గ్రామానికి 300 లీటర్లను సేకరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో గిరిజన రైతులకు పాల నాణ్యత ను తెలుసుకునేందుకు సుమారు రూ.8 లక్షలు వె చ్చించి 20 మిల్కో టెస్టర్లను కొనుగోలు చేసి పంపిణీ చేయనున్నారు. ఉట్నూర్ ఐటీడీఏ కేంద్రంలోని కుమ్రంభీం ప్రాంగణంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య, ఐటీడీఏ సహకారంతో పాలమిత్రలకు ఎలక్ట్రానిక్ మిల్కో టెస్టర్ వినియోగంపై శిక్షణనిచ్చారు. పాల మిత్రులు గిరిజన రైతులకు సలహాలు, సూచనలు ఇస్తూ పాల నాణ్యతకు కృషి చేయనున్నారు. వీరికి గుజరాత్ రాష్ట్రంలో విజ్ఞాన యాత్రలు నిర్వహించి పాల సేకరణను పెంచేలా పాలమిత్రలను ప్రోత్సహించనున్నారు. దాణ, పాల ఉత్పత్తి, వెన్న శాతం పెంచడం లాంటి తదితర అంశాలపై మరింత శిక్షణ ఇవ్వనున్నారు. ఆదిలాబాద్ జిల్లా



కేంద్రంలో 2021న స్థాపించిన విజయ డెయిరీ సక్సెస్‌ఫుల్‌గా నడుస్తున్నది. రోజుకు 20వేల లీటర్ల పాల సేకరణ, పాల ప్యాకింగ్ చేస్తూ ప్రగతి పథంలో దూసుకెళ్తున్నది. కుమ్రం భీం జిల్లాలో ప్రస్తుత ఆదిలాబాద్ కలెక్టర్ రాహుల్ రాజ్, ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో వరుణ్‌రెడ్డి ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో రోజుకు 1000 లీట ర్ల చొప్పున పాల సేకరణతో ప్రారంభించిన పాలశీతలీకరణ కేంద్రం నేడు 1800 లీటర్ల సేకరణకు చేరుకున్నది. వీటిని స్ఫూర్తిగా తీసుకొని ఏజెన్సీలో మరో పాలశీతలీకరణ కేంద్రం ప్రారంభానికి ఏ ర్పాట్లు చేస్తున్నారు. పాలకు రోజురోజుకూ డిమాండ్ పెరగడంతో ఈ రంగంలో అవకాశాలు అందిపుచ్చుకోడానికి గిరిజన సంక్షేమ శాఖ అధికారులు ప్రయత్నిస్తున్నారు. గిరిజన రైతులకు పాడి పశువులు అందించడం ద్వారా వారిని ఆర్థికంగా ప్రోత్సహిస్తున్నాం. ఇప్పటికే ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో వరుణ్‌రెడ్డి ద్వారా ఈ ప్రయత్నం ముందుకు సాగుతున్నది. ఉట్నూర్ కేంద్రంగా పాల శీతలీకరణ కేంద్రం ఏర్పాటుకు ఐటీడీఏ స్థలం, నిధులు కేటాయించింది. దానికి సంబంధించిన పనులు కొనసాగుతున్నాయి. త్వరలో ఉట్నూర్‌లో పాల శీతలీకరణ కేంద్రం ఏర్పాటు, దానికి పాలను అందించేందుకు 20 గ్రామాల్లో కనీసం 300 లీటర్ల పాలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. పాల మిత్రులకు రాష్ట్ర పాడి పరిశ్రమ ద్వారా శిక్షణ ఇచ్చాం. గిరిజన రైతులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నాం. ఇందుకు ఐటీడీఏ పీవో చాలా సహాయ సహకారాలు అందిస్తున్నారు.

# పగడాల స్థావరాల రక్షణకు పరిశోధనలు

శాస్త్రవేత్తలు ఆస్ట్రేలియా పగడాల రెమ్మలను గడ్డకట్టించి వాటి లార్వాను నిల్వచేసే ప్రక్రియను కనుగొనగలిగారు. వాతావరణ మార్పుల కారణంగా పగడాల స్థావరాలు తీవ్ర ముప్పును ఎదుర్కొంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఈ ప్రక్రియ వాటి ఉనికిని రక్షించుకోడానికి ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. సముద్రపు ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరుగుతుండడంతో సున్నితమైన పర్యావరణ వ్యవస్థలు అస్థిరమౌతున్నాయి. అందువల్ల పగడాల దిబ్బలను ఎలా కాపాడుకోవాలో శాస్త్రవేత్తలకు ఆందోళన కలిగిస్తోంది. గత ఏడేళ్లలో లా నినా తీవ్ర వాతావరణ ప్రభావంతో పగడాల స్థావరాలు నాలుగు సార్లు తమ రంగును ఉనికిని కోల్పోయాయి. గడ్డకట్టించే క్రయోజెనిక్ ప్రక్రియ వల్ల గడ్డ కట్టిన పగడాల రెమ్మలను నిల్వ చేసుకోవచ్చు. తిరిగి వాటిని ప్రవేశ పెట్టవచ్చు. కానీ ప్రస్తుత ప్రక్రియలో లేజర్స్ వంటి అత్యంత ఆధునిక శాస్త్ర సాంకేతికత చాలా అవసరం. అయితే శాస్త్రవేత్తలు క్రయోమెష్ విధానంలో చాలా తక్కువ వ్యయంతో పగడాల స్థావరాలను భద్రపర్చవచ్చుని చెబుతున్నారు.క్రయోమెష్ అంటే కృత్రిమంగా జాలిని తయారు చేయడం. ఈ మెష్ సాంకేతిక ప్రక్రియను యూనివర్శిటీ ఆఫ్ మిన్నెసోటా కు చెందిన కాలేజీ ఆఫ్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ శాస్త్రవేత్తలు కనుగొన్నారు. పగడాల రెమ్మలపై మొట్టమొదటిసారి పిహెచ్‌డి విద్యార్థి నికొలాస్ జుకోవిచ్ ప్రయోగించారు. ఈ సాంకేతిక విధానం మైనస్ 320.8 డిగ్రీల ఫారన్ హీట్‌లో పగడాల లార్వాను భద్రపరచవచ్చునని పరిశోధకులు వివరిస్తున్నారు. పగడాల స్థావరాల నుంచి సేకరించిన పగడపు పురుగుపై డిసెంబర్‌లో చేపట్టిన ప్రయోగాల్లో ఆస్ట్రేలియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెరైన్ సైన్సెస్ (ఎఐఎంఎస్)లో క్రయోమెష్ ప్రక్రియ ద్వారా పగడాల లార్వాను భద్రపర్చ గలిగారు.



ఇది సంక్షిప్త వార్షిక వ్యాప్తితో సమానంగా నిరూపించింది. జీవ వైవిధ్య పగడాల పురుగును సేకరించ గలిగితే భవిష్యత్తులో నిజంగా పగడాల స్థావరాలను, లార్వాలను తిరిగి సజీవంగా పునరుద్ధరించుకోగల సాధనాలను కలిగి ఉంటామని స్మిత్ సొనియన్ నేషనల్ జూ సీనియర్‌రీసెర్చి సైంటిస్టు మేరీ హెగెడోర్న్ పేర్కొన్నారు.ఈ సాంకేతికత భవిష్యత్తులో పగడాల స్థావరాల పునరుద్ధరణకు ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. క్రయోమెష్ ప్రక్రియను గతంతో హవాయిన్ పగడాల స్థావరాలపై ప్రయోగించారు. అయితే ఇందులో భారీ రకం పగడాల రెమ్మలపై ఈ ప్రయోగం ఫలించలేదు. అయితే ఆస్ట్రేలియా లోని "గ్రేట్ బారియర్ రీఫ్ కోరల్ " ( భారీ పగడాల రెమ్మలు) పై ప్రయోగాలు కొనసాగిస్తున్నారు. ఈ టెక్నాలజీ జలచర ప్రపంచానికి పునరుజ్జీవం కలిగిస్తుందని ఆశిస్తున్నారు.

# పసి ప్రాణం.. సంరక్షణే ప్రధానం



భైంసా: భైంసా పట్టణంలోని ప్రభుత్వ ఏరియా దవాఖానలో శిశు సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేశారు. ఇందులో పిల్లల వైద్యులు ప్ర త్యేకంగా ఉంటూ శిశువులకు వైద్య పరీక్షలు అం దిస్తున్నారు. గతంలో భైంసా పట్టణం లో పిల్లల కు ఆరోగ్య సమస్యలు తలెత్తితే ప్రైవేట్ దవాఖానల్లో టోకెన్లు తీసుకొని సాయంత్రం వరకు క్యూ లో వేచి ఉండే పరిస్థితి ఉండేది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక ఎమ్మెల్యే విఠల్ రెడ్డి ప్ర త్యేక చొరవతో ప్రభుత్వ ఏరియా దవాఖానలోనే శిశు సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇక్కడ ప్రసవాలు చేయడంతో పాటు నవజాత శిశువులు, చిన్నారులకు ప్రత్యేక డాక్టర్లు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలందిస్తున్నారు. శిశు సంరక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎస్ఎన్‌సీయూ నవజాత శిశువుల పాలిట వరంగా మారింది. కార్పొరేట్ దవాఖానల్లో వేలకు వేలు వెచ్చించినా లభించని వైద్యం ఈ ప్రభుత్వ ఏరి యా దవాఖానలో ఉచితంగా అందుతున్నది. ఒకేసారి 10–15 మంది శిశువులకు వైద్యం అందించేలా పరికరాలు అందుబాటులో ఉన్నా యి. ప్రధానంగా నవజాత శిశువులు ఉమ్మనీరు మింగినా, ఊపిరి సరిగ్గా తీసుకోకపోయినా, ఎక్కువ బరువుతో పుట్టినా, ఊపిరితిత్తుల సమస్య తలెత్తినా ఇక్కడ చికిత్స అందిస్తున్నారు. పుట్టిన శిశువు ఉష్ణోగ్రతను సాధారణం చేయడానికి, హైడ్రోథెరపీ యూనిట్లతో కామెర్లు వంటి వాటిని తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. దీనికితోడు చిన్నారుల్లో ఉష్ణోగ్రతలు నియంత్రించడానికి రేడియెంట్‌వార్మర్‌ను సైతం ఉపయోగిస్తున్నారు. నవజాత శిశువులతో పాటు చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందుతుండడంతో పట్టణంలోని ఏరియా దవాఖానలో ముథోల్ నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన గ్రామాల ప్రజలే కాకుండా మహారాష్ట్ర నుంచి సైతం వచ్చి ఇక్కడ సేవలు అందిపుచ్చుకుంటున్నారు. ఈ కేర్ సెంటర్‌లో, దవాఖానలో డాక్టర్లు విజయానంద్, అనిల్, ఇతర సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటున్నారు. పిల్లలకు ఏ సమయంలో ఆపద వచ్చినా క్షణాల్లో స్పందిస్తూ దగ్గరుండి చూసుకుంటూ వైద్యం అందిస్తున్నారు. మాతా శిశు సంరక్షణ కేంద్రంలో నవజాత శిశువుల కోసం అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి. ప్రస్తుతం 10–15 మంది నవజాత శిశువులకు ఏకకాలంలో వైద్య సేవలు అందిస్తున్నాం. ఎస్ఎన్‌సీయూ కేర్ సెంటర్ ద్వారా అందించే సేవలకు ప్రైవేట్ దవాఖానల్లో అయితే భారీగా ఖర్చవుతుంది. కానీ ఇక్కడ ఉచితంగా సేవలందిస్తున్నాం.

# ప్రపంచ వ్యాప్తంగా బియ్యం కొరత!



ప్రపంచ దేశాల్లో సామ్రాజ్యవాదులు సృష్టించిన సరళీకరణ, ప్రపంచీకరణ ఆర్థిక విధానాల వలన సంపద కేంద్రీకరణ పెరిగి ధనిక, పేద వ్యత్యాసాలు తీవ్ర రూపం దాల్చింది. వెనుకబడిన దేశాల్లోని పాలక ప్రభుత్వాలు సామ్రాజ్యవాదుల ప్రయోజనాల కోసం ఆహార పంటలను నియంత్రించడం వలన ఆహార ధాన్యాల కొరత ఏర్పడి, ప్రపంచ మార్కెట్‌లో వాటి ధరలు పెరగడం వలన పేదలు ఆహార కొరతను ఎదుర్కొంటున్నారు. ప్రపంచంలో ఆహారం కోసం ప్రజలు అత్యధికంగా ఉపయోగించేది బియ్యం. వ్యవసాయం కార్పొరేట్ల సంస్థల పరం కావడం వలన ఆహార ధాన్యం ఉత్పత్తులు తగ్గి బియ్యం కొరత ప్రపంచ వ్యాప్తంగా ఏర్పడుతున్నది. ఈ సంవత్సరం బియ్యం కొరత తీవ్ర రూపం దాల్చనుందని అనేక సంస్థలు తెలియజేస్తున్నాయి. గడచిన 20 సంవత్సరాల్లో ఎన్నడూ లేనంతగా ఈ సంవత్సరం ప్రపంచ మార్కెట్‌లో బియ్యం తగ్గుదల ఏర్పడుతుందని ఫిచ్ సొల్యూషన్స్ సంస్థ పేర్కొంది. 2003– 04 సంవత్సరంలో 18.6 మిలియన్ టన్నుల బియ్యం కొరత ఏర్పడగా, 2022 –23లో 8.6 మిలియన్ టన్నుల లోటు నమోదు కానున్నది. బియ్యం కొరత వలన డిమాండ్ పెరిగి ధర ఆకాశాన్ని అంటుతుంది. ఫలితంగా ఆసియా ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ ప్రకారం 2022 ఫిబ్రవరి నాటికి సంవత్సరానికి ఆహార పంటల ధరలు 20% పెరిగాయి.ఆసియా పసిఫిక్ ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికానున్నారు. ప్రపంచ మొత్తం మీద చూస్తే 90% బియ్యాన్ని ఈ ప్రాంతం ప్రజలే వినియోగిస్తున్నారు. ప్రస్తుతం పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా బియ్యం ధరలు పెరిగాయని ఫిచ్ సొల్యూసన్‌కి చెందిన ఛార్లెస్ హార్ట్ అనే కమోడిటీ ఎక్స్‌పర్ట్ చెప్పారు. ఇవే ధరలు వచ్చే సంవత్సరం కూడా కొనసాగుతాయని ఈ సంస్థ రూపొందించిన కంట్రీ రిస్క్ అండ్ ఇండస్ట్రీ రీసెర్చ్ రిపోర్టు హెచ్చరిక చేసింది.చైనా, పాకిస్థాన్ వంటి వరి ధాన్యం పండించే దేశాల్లో కరవు, వాతావరణ ప్రతికూలత కారణంగా ధాన్యం ఉత్పత్తి పడిపోయింది. అమెరికా, యూరప్‌లలో ఉత్పత్తి కూడా తగ్గింది.ఉక్రెయిన్ యుద్ధం కూడా బియ్యం ఉత్పత్తి తగ్గటానికి ఒక కారణం. చైనాతో పాటు ఫ్రాన్స్, జర్మనీ, రష్యాలో గత 20 ఏళ్ళలో ఎప్పుడూ లేనంత కరవు ఏర్పడింది. ప్రపంచంలో బియ్యం ఎక్కువగా ఎగుమతి చేసే భారత దేశంలో వరిసాగు తగ్గుతూ వస్తున్నది. 2021లో 267.05 హెక్టార్లలో వరి సేద్యం కాగా, 2022లో 231.59 లక్షల హెక్టార్లలో మాత్రమే సేద్యం జరిగింది.హెక్టార్లు సాగు తగ్గుదలగా ఉంది.ప్రధాని మోడీ ప్రభుత్వం వ్యవసాయాన్ని నష్టంగా మార్చి రైతుల భూములు కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే విధానాలు అమలు జరపడమే.

# కంప్యూటర్ పరిజ్ఞానం పెంచుకోవాలి

సూర్యాపేట : జిల్లాలో పరిపాలనా సౌలభ్యం కోసం అన్ని శాఖల అధికా రులు, సిబ్బంది కంప్యూటర్ పరిజ్ఞానం పెంపొందించుకోవాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు. కలెక్టర్‌లో అదనపు కలెక్టర్ పాటిల్‌హేమంత్‌కేశవ్‌తో కలిసి అధికారులకు ల్యాప్‌ట్యాపలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కలెక్టరేట్‌లో పేపర్ రహిత పాలన కొనసాగుతోందన్నారు. అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి ఫిర్యాదులను పరిశీలించి సమస్యలను పరిష్కరించాలన్నారు.



# బృహత్ ప్రణాళిక ముసాయిదాపై ఆందోళన..



నిర్మల్ :ఇప్పటికీ 30 ఏళ్లు దాటింది. నిబంధనల ప్రకారం 15 ఏళ్లకోసారి మాస్టర్‌ప్లాన్ రివైజ్డ్ చేయాల్సి ఉన్నా.. ఈ విధానం అమలు కాలేదు. పాదతే అమలు అవుతోంది."ప్రస్తుతం జిల్లా కేంద్రమైన నిర్మల్ పట్టణ మాస్టర్‌ప్లాన్ ముసాయిదాపై చర్చ జరుగుతోంది. ముసాయిదాలో ప్రతిపాదించిన జోన్లపై కొంతమంది రైతులు, ప్రజల నుంచి నిరసన వ్యక్తమవుతోంది. ఇప్పటికే దాదాపు వందకుపైగా అభ్యంతరాలు వచ్చాయి. వీటిన్నంటికీ పరిగణలోకి తీసుకుంటామని 'పుర' పాలకులు, అధికారులు స్పష్టం చేస్తున్నా.. వారిలో అయోమయం నెలకొంది. కామారెడ్డి, జగిత్యాల పట్టణాల కొత్త మాస్టర్‌ప్లాన్ ముసాయిదా అంశం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. పట్టణంలోని మంజులాపూర్ శివారు ప్రాంతంతోపాటు కంచెరోని చెరువు కింద భూములను పరిశ్రమల జోన్‌గా ప్రతిపాదించారు. ప్రధాన రహదారికి దూరంలో ఉన్న ఈ భూములను పరిశ్రమల జోన్ ఎలా పెడతారంటూ రైతులు వ్యతిరేకించడంతోపాటు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. వీటి మార్పు చేయిస్తామని 'పుర' పాలకులు, అధికారులు హామీ ఇచ్చారు. పబ్లిక్ అండ్ సెమీ పబ్లిక్ జోన్ : జిల్లా కేంద్రం శివారు ప్రాంతమై బంగల్‌పేట్ సమీపంలో ప్రతిపాదించారు. నిబంధనల ప్రకారం నివాస, వాణిజ్య భవనాలు, లేఅవుట్లకు అనుమతి ఇవ్వరు. కేవలం ప్రభుత్వ కార్యాలయాలకు మాత్రమే ఉంటుంది. వాస్తవానికి బంగల్‌పేట్ సమీపంలో ఇళ్లు ఉన్నాయి. దీనికి కొద్ది దూరంలోనే నూతన కలెక్టరేట్ నిర్మాణం జరుగుతోంది. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాంతంలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారంతా ఆందోళన చెందుతున్నారు. సిద్ధాపూర్ ప్రాంతంలో సర్వే నెంబర్లు 131 నుంచి 139 వరకు, 146, 171, 172, 173, 225, 229లను ఇందులో చేర్చారు. ఈ భూముల్లో ప్లాట్లు కొనుగోలు చేసిన ప్రజలు అయోమయంలో పడ్డారు. ఈ సర్వే నంబర్లను మాస్టర్‌ప్లాన్ నుంచి తొలగించి రెసిడెన్షియల్ జోన్‌గా చేయాలని అధికారులకు దరఖాస్తులు ఇచ్చారు. బంగల్‌పేట్ చెరువు సమీపంలో ప్రతిపాదించారు. ఈ జోన్ పరిధిలో భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వరు. గ్రీన్ జోన్‌గా చేస్తే ఇబ్బందులు ఎదురవుతాయని ఆ ప్రాంత రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీన్ని తొలగించాలని డిమాండ్ చేస్తూ దరఖాస్తులు అందజేశారు.పట్టణంలోని బంగల్‌పేట్ చెరువు కట్ట కిందిభాగం నుంచి వ్యవసాయ భూముల మీదుగా విశ్వనాథ్‌పేట్‌లోని పాత జాతీయ రహదారి–7 వరకు వంద అడుగుల రోడ్డును మాస్టర్‌ప్లాన్ ముసాయిదాలో ప్రతిపాదించడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ బంగల్‌పేట్ చెరువు కట్ట మీదుగా విశ్వనాథ్‌పేట్ వరకు ఓ రోడ్డు ఉన్నా.. దానిని వెడల్పు చేయకుండా ప్రతిపాదించడం ఎంతవరకు సమంజమని ప్రశ్నిస్తున్నారు. గతంలో పట్టణ సమీపంలోని సోఫినగర్, వెంకటాపూర్ శివారు ప్రాంతాలు పరిశ్రమల జోన్ పరిధిలో ఉండటంతో అక్కడ ఇళ్లు, భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వలేదు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కొత్త మాస్టర్‌ప్లాన్‌లో రెసిడెన్షియల్ జోన్‌గా మార్చాలని కోరుతున్నారు.

# అక్రమాలు అనేకం.. కూల్చివేతలు స్వల్పం

మంచిర్యాల:మంచిర్యాల జిల్లాలో లే అవుట్ లేకుండా అనేక వెంచర్లు వెలుస్తున్నాయి. పురపాలక చట్టం 2019లోని 172 (16) ప్రకారం ఇలాంటి కొత్త ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేయరాదు. ఈ చట్టంలోని నిబంధనలు అడ్డు వస్తుండటంతో అక్రమార్కులు కొత్తదార్లు వెదుకుతున్నారు. ముందుగా రెండు, మూడు గుంటల వ్యవసాయ భూమి కింద వెంచర్లను విడగొట్టి ముందుగా ధరణి పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేస్తున్నారు. ఆ తర్వాత నాలా కింద మార్పు చేసుకుని, మరోసారి రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకుని టీఎస్ బీపాస్ పోర్టల్ నుంచి అనుమతి కోరుతున్నారు. ఈ తరహాలో మంచిర్యాల, నస్పూర్, క్యాతన్‌పల్లి, బెల్లంపల్లి పురపాలికల పరిధిలోని శివారు గ్రామాల్లో అక్రమ లే అవుట్లు ఏర్పాటవుతున్నాయి. వీటిపై ఫిర్యాదులు వెల్లువెత్తడంతో ఆయా పురపాలక సంఘాల కమిషనర్లు కొత్తప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేయరాదంటూ మంచిర్యాల సబ్ రిజిస్ట్రార్‌కు లేఖలు రాశారు. దీంతో నాలుగైదు రోజుల కింద నుంచి కొత్త రిజిస్ట్రేషన్లు నిలిచి పోయాయి. . నస్పూర్ పట్టణంలో జిల్లా పాలనాధికారి కార్యాలయం నిర్మిస్తుండగా, జిల్లా కోర్టు తదితర ఇతర ముఖ్యమైన భవనాలు ఇక్కడే ఏర్పాటు చేయనున్నారు. మంచిర్యాల పట్టణశివారు ప్రాంతాల్లో ఖాళీ స్థలాలకు కొరత ఉండటంతో, స్థిరాస్తి వ్యాపారుల కన్ను ప్రధానంగా నస్పూర్‌పైనే ఉంది. నెల, రెండు నెలల వ్యవధిలోనే దాదాపు పదికిపైగా అక్రమ వెంచర్లు వెలిశాయి. అనుమతులు



లేకుండా వెలిసే ఈ వెంచర్లలో స్థలాలు కొనుగోలు చేస్తే, కొనుగోలుదారులు నష్టపోవాల్సి ఉంటుంది. అయినా అక్రమార్కులు తమ దందాను కొనసాగిస్తున్నారు. అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. పురపాలికలోని ఒక సర్వే నంబరులో గృహ నిర్మాణం అనుమతి కోసం టీఎస్ బీపాస్‌లో అర్హుడైన ఒక మాజీ కార్మికుడు దరఖాస్తు చేసుకున్నారు. అభ్యంతరాలు లేకున్నా.. మున్సిపల్ అధికారి ఒకరు సర్వే నంబరుపై కోర్టు కేసు ఉందని తాత్సారం చేశారు. వాస్తవానికి ఆ సర్వే నంబరులోని మొత్తం భూమిలో 1.27 ఎకరాల భూమితోపాటు, మరో ప్లాటుపై కేసు ఉంది. దీన్ని సాకుగా చూపి ఆ అధికారి మామూలు స్వీకరించాకగానీ అనుమతి ఇవ్వలేదు. అనుమతులు ఇవ్వాల్సిన వాటికి ఇవ్వని అధికారులు, అక్రమ నిర్మాణాలను ఎలా వదిలేస్తున్నారో చెప్పడానికి పై ఉదాహరణ ఒక్కటి చాలు.

# సంఘాల పేరు.. వ్యాపారం జోరు!

ఆదిలాబాద్ : పట్టణం నడిబొడ్డున ఉన్న ఈ కల్యాణ మండపం ఓ ఉద్యోగ సంఘానికి చెందినది. శుభకార్యాలకు అద్దెకు ఇచ్చి ఏటా రూ.లక్షల్లో ఆర్జిస్తున్నా.. వ్యాపార రుసుము చెల్లించడం లేదని బల్దియా సిబ్బంది స్పష్టం చేశారు. ఓ కుల సంఘానికి సంబంధించిన స్థలంలో ఈ కల్యాణ మండపాన్ని నిర్మించారు. దీనికి సంబంధించి ఏటా ఆస్తి పన్ను రూ.17,608 చెల్లిస్తున్నారు. కానీ ఈ మండపానికి వ్యాపార రుసుము చెల్లించడం లేదు. జిల్లా కేంద్రంలో తోపుడు బండిపై వ్యాపారం చేసే నిరుపేదలు సైతం ప్రతిరోజూ బల్దియాకు తైబజారు పేరిట రూ.10 చెల్లిస్తున్నారు. కానీ కొన్ని కల్యాణమండపాల వారు మాత్రం నయా పైసా చెల్లించకుండా యథేచ్ఛగా వ్యాపారం చేస్తున్నారు. ఆయా సంఘాలకు చెందిన కల్యాణ మండపాలను అద్దెకు ఇచ్చి ఏటా రూ.లక్షల్లో ఆర్జిస్తున్నారు. సామాన్యులు ట్రేడ్ అనుమతులు తీసుకోకుంటే ఒత్తిడి చేసే బల్దియా అధికారులు వారి జోలికి వెళ్లడంలేదు. ఉద్యోగ, కుల సంఘాల వారు సమావేశాలు నిర్వహించుకునేందుకు, వారి సాధకబాధకాలు చర్చించుకునేందుకు అవసరమైన సంఘ భవనాల కోసం ప్రభుత్వం స్థలాలు కేటాయిస్తుందన్న విషయం తెలిసిందే. ఆదిలాబాద్ పట్టణంలో ఆయా సంఘాలకు చెందిన స్థలాలు ప్రస్తుతం రూ.వందల కోట్ల విలువ చేస్తాయి. అయితే వాటి యాజమాన్యాలు సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసుకునేందుకు ఆ స్థలాలను వ్యాపారపరంగా వినియోగిస్తున్నాయి. అనుమతి లేకున్నా కల్యాణ మండపాలను నిర్మించి శుభకార్యాల నిమిత్తం అద్దెకు ఇస్తున్నారు. కొన్ని సంఘాల వారు ఇతరులతో ఏటా కొంత మొత్తానికి ఒప్పందం చేసుకుని లీజుకు ఇచ్చేశారు. ఫంక్షన్ హాలును బట్టి రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు ప్రజల నుంచి వసూలు చేస్తున్నారు. ఇలా ఏటా దాదాపు రూ.20 లక్షలకు పైనే ఆర్జిస్తుండటం గమనార్హం. బల్దియా పరిధిలో ఆస్తులున్న వారు తప్పకుండా ఏటా ఆస్తి పన్ను చెల్లించాల్సి ఉంటుంది.

# బిడ్డను బడికి పంపే ముందు..




రమ్య కూతురు స్వప్నకు మూడేళ్లు. తను ఈ ఏడాది స్కూలుకు పంపించాలని రమ్య సిద్ధమవుతోంది. 'స్పష్టంగా మాటలే రాని పిల్ల వేగంగా అక్షరాలు నేర్చుకోగలదా?' అని తెగ ఆందోళన పడుతోంది. 'అనవసర భయాలు పెట్టుకోవద్దు. ముందు స్కూలుకు పంపించు. అన్నీ అక్కడే నేర్చుకుంటుంది' అని రమ్య భర్త పదేపదే రమ్యపై కేకలు వేస్తున్నాడు. ఈ బాధ, ఆందోళన రమ్య ఒక్కదానిదే కాదు, మొట్టమొదటిసారి పిల్లలను స్కూలుకు పంపే చాలామంది తల్లిదండ్రులది. స్కూలుకు పంపే ముందే పిల్లలకు అక్షరాలపై అవగాహన కల్పిస్తే వారు తొందరగా స్కూల్లో రాణిస్తారని నిపుణులు చెబుతున్నారు. మీ చిన్నారుల్లో అక్షరాల పట్ల అవగాహన రావటానికి ఇంట్లోనే చిన్న చిన్న పనులు చేస్తే సరిపోతుంది. శబ్దాలను గుర్తించడం, కొంతమంది పిల్లలు గడగడ మాట్లాడుతూ మధ్యమధ్యలో కొన్ని అక్షరాలను తప్పుగా పలుకుతుంటారు. అక్షరాలను గుర్తించడంలో వాటి శబ్దాన్ని గుర్తు పెట్టుకోవడం చాలా ముఖ్యం. అందుకని పిల్లలు తప్పుగా పలికే శబ్దాలను గుర్తించి, సరైనవాటిని నేర్పించాలి. కొంతమంది తల్లిదండ్రులు పిల్లల ముద్దుముద్దు మాటలకు సంబరపడిపోతూ పొరబాట్లను సరిచేయరు.

# సరిహద్దుల్లో నిఘాను పటిష్ఠం చేయాలి



మఠంపల్లి, : మట్టపల్లిలోని అంతర్ రాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద నిఘా పటిష్ఠం చేయాలని, ఇక్కడ విధులు నిర్వహించే సిబ్బంది వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ రాజేంద్రప్రసాద్ హెచ్చరించారు. మట్టపల్లి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పరిశీలనకు వచ్చిన ఎస్పీ ఆకస్మికంగా మట్టపల్లి కృష్ణానదీ వద్ద ఏర్పాటు చేసిన అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్టును తనిఖీ చేశారు. చెక్‌పోస్టు వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఏపీ నుంచి వచ్చే వాహనాలు, బైకులు, ప్రయాణీకులపై ప్రత్యేక నిఘా ఉండాలన్నారు. వరి ధాన్యం లోడుతో వాహనాలను అనుమతులు లేకుండా తెలంగాణలోకి రానివద్దని ఆదేశాలు ఇచ్చారు. రాత్రిపగుల్లు తెలుగు రాష్ట్రాలకు వచ్చే ప్రయాణీకులు, వాహనాలను తనిఖీ చేసి అక్రమ రవాణాను అరికట్టాలని, నిరంతరం నిఘా పెంచాలన్నారు. విధుల పట్ల అలసత్వం, నిర్లక్ష్యం చేసిన, డ్యూటీలో ఉన్నవారిపై అక్రమ వసూళ్ల ఆరోపణలు వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్పీ వెంట కోదాడ డీఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, హుజూర్‌నగర్, కోదాడ సీఐలు రామలింగారెడ్డి, రామకృష్ణారెడ్డి, మఠంపల్లి ఎస్ఐ ఇరుగురవిలు ఉన్నారు.

# చిన్న పరిశ్రమలకు గడ్డుకాలం



హైదరాబాద్ : దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) గడ్డు కాలాన్ని ఎదుర్కొంటున్నాయి. చిన్న పరిశ్రమలను పెద్ద మనస్సుతో చూస్తున్నామని.. భారీగా ప్రోత్సాహకాలు ఇస్తున్నామని కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో చెబుతున్న మాటలు నీటి మూటలుగానే మిగులుతోన్నాయి. వెంటాడుతోన్న మందగమనం భయాందోళనలు, ఆర్థిక ఇబ్బందులకు తోడు ప్రభుత్వ ప్రోత్సాహకాలు నిరాశజనకంగా ఉండటంతో వేలాది సంస్థలు మూత పడుతున్నాయి. దేశంలో 6.3 కోట్లకు పైగా మంది ఎంఎస్ఎంఈలపై ఆధారపడి జీవిస్తున్నారు. జీడీపీలో ఈ రంగం దాదాపు 33 శాతం మద్దతును అందిస్తోంది. దేశంలోని మొత్తం శ్రామికశక్తిలో 23 శాతం మందికి ఉపాధిని కల్పిస్తోంది. ఇంత ప్రాధాన్యత కలిగిన ఎంఎస్ఎంఈలకు చేయూత నివ్వకుండా కేంద్ర ప్రభుత్వం మొండి చెయ్యి చూపిస్తోందని పలు గణంకాలు స్పష్టం చేస్తున్నాయి.ఎంఎస్ఎంఈల రిజిస్ట్రేషన్, ఆర్థిక మద్దతును అందించడానికి వీలుగా కేంద్రం 2020 జులైలో ఉద్యమ్ పోర్టల్‌ను ప్రారంభించింది. ఇది ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ), వస్తు సేవల పన్ను నెట్‌వర్క్ (జీఎస్టీఎన్)తోనూ అనుసంధానమై ఉంటుంది. ఉద్యమ్ పోర్టల్ ప్రారంభం నుంచి ఇప్పటి వరకు దేశంలో దాదాపు 73,576 ఎంఎస్ఎంఈలు తమ రిజిస్ట్రేషన్లను రద్దు చేసుకున్నాయి. ఈ విషయాన్ని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) శాఖ సహాయ మంత్రి భాను ప్రతాప్ సింగ్ వర్మ ఇటీవల స్వయంగా రాజ్యసభకు లిఖితపూర్వంగా తెలిపారు.మంత్రి ఇచ్చిన వివరాల ప్రకారం.. మొత్తం 1,57,89,528 ఎంఎస్ఎంఈలు పోర్టల్‌లో నమోదయ్యాయి. ఇందులో దాదాపు 1,52,18,776 యూనిట్లు సూక్ష్మ, 4,60,858 చిన్న, 41,078 మధ్య తరహా పరిశ్రమలు ఉన్నాయి. ఇందులో రిజిస్టర్ అయిన ఆయా సంస్థలు కోట్లాది మందికి ఉపాధిని కల్పిస్తున్నాయి. ఎక్కువగా తయారీ, సేవా రంగాల్లోని సంస్థలు ఉన్నాయి. ఇవి మూలధన లభ్యత సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ఉద్యమ్ పోర్టల్ నుంచి రిజిస్ట్రేషన్ల ఉపసంహరణలు ఆందోళన కలిగించే అంశమని భారత ఎంఎస్ఎంఈ ఫోరమ్ ప్రెసిడెంట్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. కార్పొరేట్ కంపెనీలు చిన్న సంస్థలను తొక్కేస్తున్నాయని, ప్రమాదపుటంచునకు నెట్టివేస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వ పాలసీలు పెద్ద కంపెనీలకే అనుకూలంగా ఉన్నాయన్నారు. యూనిట్లు, యాజమాన్యంలో మార్పునకు తోడు ప్రభుత్వం నుంచి పెద్ద ప్రయోజనాలు లేకపోవడంతో అనేక సంస్థలు తమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసుకుంటున్నాయని ప్రైమస్ పార్ట్‌నర్స్ కోఫౌండర్ కనిష్క మహేశ్వరి పేర్కొన్నారు. సమస్యలను గుర్తించి ఈ రంగాన్ని అభివృద్ధి చేయడానికి నిర్దిష్ట జోక్యం చాలా అవసరమన్నారు. ఎంఎస్ఎంఈలు

# అటకెక్కిన పాడి గేదెల పంపిణీ పథకం

హనుమకొండ,: ఉమ్మడి వరంగల్ జిల్లాలో పాడి గేదెల పంపిణీ పథకం అటకెక్కింది. ఈ పథకం ద్వారా లబ్ధి పొందాలని ఆశించిన పాడి రైతులకు చివరకు నిరాశే మిగిలింది. కొంత మందికి మాత్రమే సబ్సిడీపై పాడిగేదెలను అందచేసి మిగతా వారికి మొండి చేయిచూపారు. పాడి గేదెల కోసం డీడీలు కట్టి కూడా పడిగాపులు పడుతున్నారు. మరో వైపు కొత్త డీడీలను తీసుకోకపోవడంతో మిగిలిన రైతులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పాడి రైతులకు రూ.800 కోట్ల వ్యయంతో 2లక్షల గేదెలను పంపిణీ చేయాలని లక్ష్యంగా నిర్ణయించింది. పాల ఉత్పత్తి వ్యాపారంలో ఉన్న రైతుల ఆదాయాన్ని ఈ పథకం పెంచుతుందని అందరూ భావించారు. కానీ ఆచరణలోనే పథకం అమ లులో పూర్తిగా విఫలమైంది. ఈ గేదెల పంపిణీ పథకం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానించారు. అనేకమంది దరఖాస్తులు చేసుకున్నారు. సబ్సిడీపోను తమ వంతు వాటా మొత్తాన్ని డీడీల ద్వారా చెల్లించారు. 2018 ఆగస్టు 1 నుంచి పాడి గేదెల పంపిణీ పథకం ప్రారంభమైంది. ఉమ్మడి జిల్లాలో 5.15 లక్షల వరకు ఆవులు, పాడిగేదెలు ఉన్నాయి. ఉమ్మడి వ్యాప్తంగా పాల ఉత్ప త్తి జీవనాధారంగా బతుకుతున్న వారు 3.50 లక్షల మంది వరకు ఉన్నారు. వరంగల్, జనగామ, మహబూ బాబాద్ జిల్లాల్లో పాడి రైతులు అధిక సంఖ్యలో ఉన్నారు. హను మకొండ జిల్లాలోని భీమదేవరపల్లి, దామెర, ఆత్మకూరు మండలాల్లో కూడా పాల ఉత్పత్తిదారులు ఎక్కువగా ఉన్నారు. ముఖ్యంగా మొదటి నుంచి వర్షాధార ప్రాంతమైన జనగామ జిల్లాలోని చాలామంది రైతులు పాల ఉత్పత్తిని ఉపాధిగా మలచుకొని జీవిస్తున్నారు. జిల్లా కేంద్రాలకు సమీపంలోని పాడి రైతులు పాలను నేరుగా హెూటళ్లకు, గృహాలకు సరఫరా చేస్తున్నారు. దూర ప్రాంతాల్లోని రైతు లు సంఘాలకు పోస్తున్నారు. ఇంటింటికీ తిరిగి పాలు పోస్తే సంఘాలకు పోసినదానికన్నా ఎక్కువ లాభం ఉంటుంది. ఈ నేపథ్యంలో పాల ఉత్పత్తిని పెంచడం ద్వారా పాడి రైతుల ఆర్థికాభ్యున్నతికి తోడ్పాటును అందిచేందుకు ప్రభుత్వం ఈ పాడి గేదెల పంపి ణీ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఒక్కో పాడి గేదె కొనుగోలుకు సుమారు రూ. 80వేలు ఖర్చు వుతుంది. ఎస్సీ, ఎస్టీ రైతులకు 75 శాతం రాయితీ ఇవ్వగా మిగతా రూ.20వేలను లబ్ధిదా రుడు తనవాటాగా ముందుగానే డీడీ తీసి ఇవ్వాలి. మిగిలిన రైతులకు 50 శాతం రాయితీ ఉండగా రూ.40వేలను ముం దుగానే చెల్లించాలి. అనంత రం పశు సంవర్ధకశాఖ అధికా రులు లబ్ధిదారులను వివిధ రాష్ట్రాలకు తీసుకువెళ్లి వారు ఎంపిక చేసుకున్న గేదెలు లేదా ఆవులను తీసుకొని వస్తారు. ఈ పథకం కింద 82,472 మంది లబ్ధిదారుల గుర్తించారు. వారి చేత డీడీలు కట్టించారు. ఇందులో సగం మందికి కూడా గేదెలను పంపిణీ చేయలేదు. వీరంతా పశు సంవర్ధక శాఖ కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిరు గుతున్నారు. ఈ పథకం కింద సంఘాల్లో సభ్యులైనవారిని మాత్రమే లబ్ధిదారులుగా గుర్తించారు. సభ్యులుకానివారు, ఇంటింటికి తిరిగి పాలు అమ్ముకునేవారిని గుర్తించకపోవ డంతో వారు నిరాశకు గురయ్యారు. ఒకటీ రెండు పాడి గేదెలు, అవులను పెంచుకొని ఇంటింటికీ తిరిగి అమ్ముకునే తమను విస్మరించడం ఏ మాత్రం తగదని వారంటున్నారు. ఈపథకం కింద తమను కూడా ఆదుకోవాలని కోరుతున్నారు. గతంలో పథకం కింద అర్హులైనవారి నుంచి డీడీలు తీసుకున్న అదికారులు, అర్హులైన కొత్తవారి నుంచి డీడీలను స్వీకరిం చడం లేదు. పాతవారే చాలామంది మిగిలి ఉండడంతో కొత్తవారికి అవకాశం ఇవ్వడానికి అధికారులు సుముఖత వ్యక్తం చేయడం లేదన్న ఆరోపణలు వినవస్తున్నాయి. పాడి గేదల పథకం అమలులో ఇబ్బం దులు ఎదురవటం ఈ పథకం పూర్తిస్థాయిలో అమలు కాకపోవడానికి కారణంగా చెబుతున్నారు. ఇతర రాష్ట్రాల గేదెలు ఇక్కడి వాతావరణాన్ని తట్టుకోలేక సరైన పాలదిగుబడిని ఇవ్వటం లేదు. ఈనేపథ్యంలో స్థాని కంగానే పాడి గేదెలను కొనుగోలు చేసేలా అనుమతించాన్న లబ్ధిదారుల విన్నపా




న్ని ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఇతర ప్రాంతాల నుంచి తీసుకువచ్చిన వాటిల్లో వయసు మీరినవి, నాణ్యతమైన సంతతి కానివి తక్కువ పాలఉత్పత్తి సామర్థ్యం కలిగినవి కూడా తీసుకువచ్చారనే విమర్శలున్నాయి. స్థానిక జాతి గేదెలు ఇక్కడి వాతావరణ పరిస్థితులను తట్టుకోవడం, మందలో తోలిన ఎలాంటి ఇబ్బంది ఉండదు. ప్రస్తుతం పచ్చిమేత పుష్కలంగా లభిస్తున్నది. కనుక రాయితీపై పాడిగేదెలను ఎక్కువ మందికి ఇవ్వాలని, ముఖ్యంగా సంఘాల్లో లేనివారికీ పథకం వర్తింప చేయాలని పాడిగేదెల పెంపకందారులు కోరుతున్నారు.

# ఆధార్ వెరిఫికేషన్‌కు 22 సంస్థలకు అనుమతి

దేశంలో 22 ఆర్థిక సంస్థలకు ఆధార్ వెరిఫికేషన్‌కు ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చింది. ఈ సంస్థలకు చెందిన కస్టమర్లు, లద్దిదారుల వివరాలను ఆధార్ కార్డుతో వెరిఫికేషన్ చేసుకునేందుకు అనమతి ఇస్తూ ఆర్థిక శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ సంస్థలన్నీ ఇప్పటికే కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి. ఇవన్నీ ప్రివెన్షన్ ఆఫ్ మనీ లెండరింగ్ యాక్ట్ (పీఎంఎల్‌ఏ) కింద నమోదై ఉన్నాయి. ఇలా అనుమతించిన వాటిలో గోద్రేజ్ ఫైనాన్స్, అమెటజాన్ పే ఇండియా, ఆదిత్య బిర్లా హౌస్సింగ్ ఫైనాన్స్, టాటా మోటార్స్ ఫైనాన్స్ సొల్యూషన్స్, ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్, మహీంద్రా రూరల్ హౌస్సింగ్ ఫైనాన్స్, హీరో ఫిన్‌కార్ప్ వంటి ప్రముఖ సంస్థలు ఉన్నాయి. ఈ సంస్థలు వెరిఫికేషన్‌కు పాస్‌పోర్టు తో పాటు కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసిన ఇతర గుర్తింపులతో పాటు ఆధార్ ఆధారిత వెరిఫికేషన్ కూడా చేసుకునే వెసులుబాటు కలిగింది.



# వ్యక్తులపై నిఘా పెంపునకు నాట్‌గ్రిడ్ సిద్ధం



న్యూఢిల్లీ : విమానాశ్రయాలు, రైల్వేలు, పాన్ రికార్డులు, బ్యాంకులు, పాస్‌పోర్టులు, క్రైమ్, క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ అండ్ సిస్టమ్స్ (సిసిటిఎన్ఎస్), టెలికం సర్వీస్ ప్రొవైడర్లు, వాహనాల రిజిస్ట్రేషన్ డేటా, జాతీయ జనాభా పట్టిక (ఎన్‌పిఆర్), ఓపెన్ సోర్స్ ఇంటెలిజెన్స్ (ఒఎస్ఐఎన్‌టి), కార్పొరేట్ వివరాలు, ఇలా మరే ఇతర వివరాలైనా సరే, రియల్ టైమ్ సమాచారాన్ని అందించడం ద్వారా వ్యక్తుల, ఇతర సంస్థలపై నిఘాను పెంచడానికి జాతీయ ఇంటెలిజెన్స్ గ్రిడ్ (నాట్‌గ్రిడ్) సిద్ధంగా వుందని హిందూ దినపత్రిక తన వార్తా కథనంలో పేర్కొంది. కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నాట్‌గ్రిడ్ అభివృద్ధిపరిచిన కేంద్రీకృత డేటాబేస్, ఆర్థిక, ప్రభుత్వ వ్యవహారాలకు చెందిన ఒక వ్యక్తి లేదాకంపెనీ యొక్క అన్ని డిజిటల్ వివరాలను తీసుకుంటుంది, ఎక్కడన్నా అనుమానాస్పద లావాదేవీలను గుర్తించగల లక్షణాన్ని కూడా ఇది అంతర్గతంగా కలిగివుందని ఆ వార్తాపత్రిక పేర్కొంది. ప్రైవేట్, ప్రభుత్వ, అధికార డేటాను ఉపయోగించి జరిపే ఈ నిఘా కార్యకలాపాలు రెండు దశల్లో అమలవుతాయి. మొదటి దశలో నాట్‌గ్రిడ్, సమాంతర టెలికం కంపెనీలతో, ఎన్నికల కమిషన్, ఎయిర్‌లైన్స్ డిజిటల్ డేటాబేస్‌లతో ఏకీకృతమవుతుంది.

# పట్టు తప్పుతున్న పల్లెప్రగతి!



చింతలమానేపల్లి, : తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ జూనియర్, అవుట్ సోర్సింగ్ పంచాయతీకార్యదర్శులు సమ్మెబాట పట్టడంతో పల్లెప్రగతి పట్టు తప్పుతోందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీలను మరింత పరుగులు పెట్టించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నాలుగేళ్ల క్రితం పంచాయతీ కార్య దర్శులను నియమించింది. మొదట మూడు ఏళ్ల కాలపరిమితిని విధిస్తూ పంచాయతీ కార్యదర్శులకు రూ.15వేల వేతనం చెల్లించింది. 2021పీఆర్సీ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల వేతనాన్ని రూ.15వేల నుంచి రూ.28,719కు పెంచింది. కానీ జీవో 26ద్వారా కార్యదర్శుల ప్రొబెషనరీ పీరియడ్‌ను 4ఏళ్ల పొడిగించింది. అది కూడా ఈ యేదాది ఏప్రిల్ 11తో ముగిసింది. అయినా రాష్ట్ర ప్రభుత్వం కార్యదర్శులను రెగ్యులర్ చేయకపోవడంతో డిమాండ్ల సాధనకు సమ్మెబాట పట్టారు. జిల్లాలో 335గ్రామ పంచాయతీలుండగా, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు 209, అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో నియమించిన కార్యదర్శులు 56మంది విధులు నిర్వహిస్తున్నారు. వీరికి 10,900 వేతనాన్ని చెల్లిస్తున్నారు. వీరితోపాటు సీనియర్ పంచాయతీ కార్యదర్శులు 59మంది ఉన్నట్లు ఉద్యోగసంఘం నాయకులు తెలిపారు. మొత్తం 324మంది కార్యదర్శులు ఉన్నారు. ప్రస్తుతం జిల్లాలోని గ్రామ పంచాయతీల్లో సీనియర్ పంచాయతీ కార్యదర్శులను రెండు నుంచి అయిదు జీపీలకు సర్దుబాటు చేసి విధులను అప్పగించారు. వీరికి పని భారం ఎక్కువ అవుతోంది. దీంతో ఒడిదిడుకుల మధ్యనే పంచాయతీపాలన సాగుతోంది. వారం రోజులుగా పంచాయతీకార్యదర్శులు సమ్మె చేస్తున్నా..రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో సమస్య మరింత తీవ్రమవుతోంది. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా పలు శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల్ని పర్మినెంట్ చేస్తూ నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం తమను కూడా రెగ్యులర్ చేయాలని జూనియర్ కార్యదర్శులు పట్టుబడుతున్నారు. గతంలో సమ్మెబాట పట్టిన ఈజీఎస్ ఫీల్డ్‌అసిస్టెంట్లను ప్రభుత్వం సర్వీసు నుంచి తొలగించి మళ్లీ విధుల్లోకి తీసుకున్న దాఖలాలున్నాయి. మొత్తానికి కార్యదర్శుల సమ్మెతో పల్లెపాలన మొదటికి వచ్చిందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. నాలుగేళ్ల క్రితం వరకు గ్రామపంచాయతీలు ఇన్‌ఛార్జి అధికారుల పాలనలోనే సాగాయి. ఈ తర్వాత పూర్తిస్థాయిలో ప్రభుత్వం పంచాయతీ అధికారులను నియమిం చింది. కానీ ఉద్యోగ భద్రత కల్పించకపోవడంతో పంచాయతీపాలన మళ్లీ మొదటికి వచ్చింది. ప్రస్తుతం జిల్లాలో 59మంది సీనియర్ కార్యదర్శులను సర్దుబాటు చేసి పాలన సాగిస్తున్నారు. అలాగే మండలపరిషత్ సిబ్బందికి సైతం ఇన్‌ఛార్జి బాధ్యతలను అప్పగించి నెట్టుకొస్తున్నారు. వారం రోజులుగా పంచాయతీల్లో పాలన నిలిచిపోయినా.. ఇప్పటివరకు పూర్తి స్థాయిలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం లేదని పలువురు పేర్కొంటున్నారు. ఒక్కో అధికారికి రెండు నుంచి 10 జీపీల బాధ్యతలు అప్పగించడంతో పూర్తి స్థాయి సేవలు అందడం కష్టంగా మారింది. నాలుగేళ్లుగా పంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు(జేపీఎస్) డిమాండ్లు పరిష్కరించాలంటూ పట్టుబడుతూ ఆందోళనకు దిగారు. ఇందులో ప్రధానంగా పంచాయతీ కార్యదర్శులందరిని రెగ్యులర్ చేయడంతో పాటు ప్రొబేషనరీ కాలాన్ని సర్వీసు కాలంగా పరిగణించాలి. ఓపీఎస్‌లను జేపీఎస్‌లుగా గుర్తించి వారికి కూడా ఉద్యోగ భద్రత కల్పించాలి. విధి నిర్వహణలో మరణించిన జేపీఎస్ కుటుంబాలను ఆదుకొని కారుణ్య నియామకాలు చేపట్టాలి. స్పోర్ట్స్ కోటా కింద తీసుకున్న ఓపీఎస్‌లను కూడా జేపీఎస్‌లుగా పరిగణించాలి. జీవో 26 ప్రకారం ప్రొబెషన్ డిక్లేర్ చేసి సర్వీస్ బెనిఫిట్స్ ను కల్పించాలి. నిర్దిష్టమైన జాబ్‌చార్ట్‌ను ప్రకటించి పని ఒత్తిడి తగ్గించాలి. ప్రభుత్వం ఖచ్చితమైన లిఖితపూర్వకమైన హామీ ఇచ్చేంత వరకు సమ్మె విరమించేది లేదంటూ జేపీఎస్‌లు స్పష్టం చేస్తున్నారు. ఉన్నతాధికారులు కార్యదర్శులతో చర్చలు జరిపినా ఫలితం లేకుండా పోతోంది. రాష్ట్రకమిటీ పిలుపు మేరకు ఎంత వరకైనా వెళ్లాల్సివచ్చినా, ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు పేర్కొంటున్నారు.

# మహిళా సంఘాల లెక్క ఇక పక్కా!



మెదక్ : స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికాభివృద్ధి సాధించి ఆదర్శంగా నిలుస్తుండగా.. సంఘాలను మరింత పటిష్టం చేసేందుకు సెర్ప్ ప్రత్యేక చర్యలు చేపట్టింది. దేశవ్యాప్తంగా ఒకేయాప్‌లో మహిళా సంఘాల వివరాలను నమోదు చేసే ప్రక్రియను ప్రారంభించింది. జాతీయ గ్రామీణ జీవనోపాధుల మిషన్ (ఎన్ఆర్ఎల్ఎం) ఆధ్వర్యంలో "లోకోస్" అనే యాప్‌ను ఈనెల ఒకటవ తేదీ నుంచి అమలులోకి తెచ్చింది. ఇది వరకు ఒక్కో పథకం ఒక్కో యాప్‌లో నమోదు చేస్తుండేవారు. ఇక నుంచి పొదుపు సంఘాల వివరాలు ఒకే యాప్‌లో పొందుపర్చనున్నారు. దీంతో పొదుపు సంఘాల లెక్కలు ఇక్క పక్కాగా ఉండనున్నాయి. లోకోస్ యాప్‌లో నమోదు ప్రక్రియ అంశాలపై ఇప్పటికే సెర్ప్ సిబ్బందికి క్షేత్రస్థాయిలో శిక్షణ కార్యక్రమాలను పూర్తి చేశారు. సంఘాల పనితీరు ఆర్థిక లావాదేవీలు, పొదుపు రుణాలు, వారు చెల్లిస్తున్న వడ్డీ, ఇతర వివరాల నమోదుకు వేర్వేరు యాప్‌లను వినియోగించేవారు. దీంతో వారి సమాచారం సేకరించడం ఇబ్బందిగా మారింది. లోకోస్ యాప్‌తో ఈ సమస్యలకు ఇక నుంచి చెక్ పడనున్నది. మెదక్ జిల్లా వ్యాప్తంగా 521 మంది వీవోలు ఉండగా.. 13,044 స్వయం సహాయక సంఘాలున్నాయి. ఇందులో 1,38,841 మంది సభ్యులున్నారు. పొదుపు సంఘాలను ప్రోత్సహించేందుకు సర్కారు కల్పిస్తున్న ఆర్థిక రుణాలపై పారదర్శకత ఉండేలా లోకోస్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చారు. మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలు, చెల్లిస్తున్న వాయిదాలకు సంబంధించిన వివరాలను ఈ యాప్‌లో నమోదు చేస్తున్నారు. ఎక్కడా లోపం లేకుండా పర్యవేక్షణ సులువుగా మారుతుందని భావించిన డీఆర్‌డీఏ సంస్థ లోకోస్ యాప్‌ను ప్రతిపాదించింది. పొదుపు సంఘాల పర్యవేక్షణను విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు(వీవోఏలు) చూసుకునే వారు. ఒక్కో సంఘానికి ఒక్కొక్కరిని నియమించారు. వీవోఏలు కూడా పొదుపు సంఘాల సభ్యులే కావడంతో పారదర్శకత లోపిస్తుందని భావించి పక్కా వివరాలు నమోదు చేసేలా లోకోస్ యాప్ సేవలను అమల్లోకి తీసుకొచ్చారు. ఇక నుంచి ఆధార్‌కార్డును ప్రామాణికంగా తీసుకుని మహిళా సంఘాల సభ్యులకు రుణాలు మంజూరు చేసే అవకాశాలున్నాయి. ఎక్కడైనా రెండు.. మూడు సంఘాల్లో సభ్యులుగా ఉంటూ.. వేర్వేరు చోట్ల రుణాలు పొందడానికి వీలులేకుండా చెక్ పడింది. సంఘాల సభ్యుల లెక్కలు ఒకేచోట చూసుకునేందుకు అవకాశం ఉండడంతో పని భారం కూడా తగ్గుతుంది.

# మధ్యాహ్న' ఏజెన్సీలకు తీపి కబురు



సారంగాపూర్/ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనానికి ధరలు రాష్ట్ర వ్యాప్తంగా పెంచుతూ గత వారం రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. ఏజెన్సీ కార్మికులకు వేతనాలు, బిల్లులు రాకపోవడంతో పెరిగిన నిత్యావసర ధరల నేపథ్యంలో కొంత ఇబ్బందులు పడ్డ విషయం తెలిసిందే. మధ్యాహ్న భోజనానికి అవసరమైన సన్నబియ్యాన్ని ప్రభుత్వమే సరఫరా చేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని పెడుతున్నారు. కూరగాయలు, కోడిగుడ్లు, పప్పులు తదితరవి మాత్రం ఏజెన్సీ వారే కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనంతో పాటు ఆరు రోజుల్లో మూడు రోజుల పాటు తప్పకుండాకోడి గుడ్డు అందించాల్సి ఉంటుంది. దీంతో పాటు రోజూ పప్పు, ఒక కాయగూర ఉడికించి పెట్టాలి. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు ధరలు పెంచి తీపి కబురు అందించింది. మధ్యాహ్న భోజనం బిల్లులు కాకుండా ఒకటో తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు గుడ్డుకు సంబంధించి ఒక్కొక్క విద్యార్థికి రూ.5 చొప్పున విడిగా కార్మికులకు వస్తున్నది. కానీ తొమ్మిదో తరగతి నుంచి పదో తరగతి వరకు పెంచిన మధ్యాహ్న బిల్లులతో కలిపి గుడ్డు ధర వస్తున్నట్లు జీవో జారీ చేసింది. ప్రభుత్వం పెంచిన బిల్లుల ధరలు అక్టోబర్ 1, 2022 నుంచి అమలుల్లోకి రానున్నాయి. ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బిల్లులు సమర్పిస్తే ఏజెన్సీ కార్మికుల ఖాతాల్లో డబ్బులు జమకానున్నాయి. మధ్యాహ్న భోజనం బిల్లులు పెంచినందుకు కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిర్మల్ జిల్లా పరిధిలో 735 పాఠశాలలుండగా.. ఇందులో ప్రాథమిక పాఠశాలలు 533, ప్రాథమికోన్నత పాఠశాలలు 85, ఉన్నత పాఠశాలలు 117 ఉన్నాయి. ఈ పాఠశాలల్లో 57,137 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు ధరలు పెంచి తీపి కబురు అందించింది. మధ్యాహ్న భోజనం బిల్లులు కాకుండా ఒకటో తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు గుడ్డుకు సంబంధించి ఒక్కొక్క విద్యార్థికి రూ.5 చొప్పున విడిగా కార్మికులకు వస్తున్నది. కానీ తొమ్మిదో తరగతి నుంచి పదో తరగతి వరకు పెంచిన మధ్యాహ్న బిల్లులతో కలిపి గుడ్డు ధర వస్తున్నట్లు జీవో జారీ చేసింది. నిర్మల్ జిల్లాలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వాహకులు ప్రభుత్వం నిర్ణయించిన మెనూను పక్కాగా అమలు చేయాలి. ప్రభుత్వం మధ్యాహ్న భోజనం ధరలు పెంచినందున విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలి. ముఖ్యంగా విద్యార్థులకు గుడ్డు తప్పనిసరిగా ఇవ్వాలి. నిర్మల్ జిల్లాలో 735 ప్రభుత్వ పాఠశాలల్లో 57,137 మంది విద్యార్థులు చదువుతున్నారు. పెంచిన ధరలతో ప్రతి విద్యార్థికి లబ్ధిచేకూరుతుంది. రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనం పథకానికి ధరలు పెంచడం సంతోషంగా ఉంది. విద్యార్థులకు మరింత నాణ్యమైన భోజనం అందిస్తాం. పాత ధరలతో కూరగాయలు, కోడి గుడ్లు కొనాలంటే చాలా ఇబ్బందిగా ఉండేది. పెరిగిన ధరలకు అనుగుణంగా బిల్లులు పెంచడం చాలా ఇబ్బందిగా ఉండేది. పెరిగిన ధరలకు అనుగుణంగా బిల్లులు పెంచడం చాలా ఆనందంగా ఉంది.

# నీటిపారుదల రంగంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం


## - సీఎల్పీ మాజీ నేత జానారెడ్డి



నల్లగొండ : నీటిపారుదల రంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి విమర్శించారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథిగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాజెక్టులకు నిధులు కేటాయించకుండా ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తోందన్నారు. శ్రీశైలంసొరంగం పనులకు రూ.500 కోట్లు కేటాయిస్తే పనులు పూర్తవుతాయని, అయినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. కాంగ్రెస్ హయాంలోనే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 14లక్షల ఎకరాలకు సాగునీరు అందించడానికి కృషి చేశామని తెలిపారు. మరో ఏడెనిమిది లక్షల ఎకరాలకు సాగునీరు అందాల్సి ఉందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అది సాధ్యమవుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంతో ఇరిగేషన ప్రాజెక్టులకు నిధులు రావనేది స్పష్టమవుతోందన్నారు. ఈ నెల 8వ తేదీన సరూర్‌నగర్‌లో ప్రియాంకగాంధీ పాల్గొనే నిరుద్యోగ నిరసన సభను పెద్దఎత్తున నిర్వహిస్తున్నామని, సభకు నిరుద్యోగులు, యువకులు, అభిమానులు కార్యకర్తలు ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 28న నిర్వహించిన 'నిరుద్యోగ నిరసన ర్యాలీ, దీక్ష' సందర్భంగా తమను అవమానించారంటూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి ఎదుట ఆవేదన వ్యక్తంచేశారు. జానారెడ్డి నల్లగొండ విలేకరుల సమావేశం ముగించుకుని వెళుతుండగా పలువురు నేతలు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పిన విధంగా సభను నడిపించారని ఆరోపించారు. పీసీసీ ఉపాధ్యక్షుడు చెరుకు సుధాకర్ స్టేజి పైకి వస్తే తాను రానని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పడంతో సుధాకర్ వేదికపైకి రాలేకపోయారన్నారు. ఈ ర్యాలీలో బడుగు, బలహీన వర్గాల నాయకులను అవమానించారని ఆందోళన వ్యక్తంచేశారు. ఫ్లెక్సీలపై రేవంతరెడ్డితో పాటు ఇతర ముఖ్యనేతల ఫ్లెక్సీలను కోమటిరెడ్డి వర్గీయులు చించివేశారని, ఇది ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మునుగోడు ఉపఎన్నిక సందర్భంగా తనకు బీజేపీ నుంచి కోట్ల డబ్బులు ఇస్తానన్నా కూడా తాను వాటికి ఆశ పడకుండా పార్టీ కోసం పనిచేశానని, అయినప్పటికీ నిరుద్యోగ నిరసన సభలో తనకు ప్రాధాన్యం ఇవ్వలేదని ఓ నేత జానారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దళిత నాయకులకు కూడా కాంగ్రెస్‌లో ప్రాధాన్యం కల్పించడం లేదని, నకిరేకల్ నియోజకవర్గంలో కీలక పాత్ర పోషిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ఓ నాయకుడు ఆవేదన వ్యక్తంచేశారు. ఇదేవిధంగా నిర్లక్ష్యం చేస్తే పార్టీని వీడడానికి కూడా తాము వెనుకాడబోమన్నారు. మాజీ మంత్రి కుందూరు జానారెడ్డితో శంకర్‌నాయక్, పీసీసీ ఉపాధ్యక్షుడు చెరుకు సుధాకర్, పున్న కైలాష్ నేత, కొండేటి మల్లయ్య,తండు సైదులు గౌడ్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు సమావేశమై నల్లగొండలో జరిగిన నిరుద్యోగ నిరసన సభలో తమకు జరిగిన అన్యాయం, అవమానాల గురించి వివరించారు.


# వన్యప్రాణుల దాహార్తి తీర్చేందుకు నీటితొట్లు


దేవరకొండ, : నల్లమల అటవీ ప్రాంతం చందంపేట మండలం పరిధిలో వన్యప్రాణుల దాహార్తి తీర్చేందుకు నీటితొట్లు ఏర్పాటు చేసినట్టు నాగార్జునసాగర్ డివిజన అటవీశాఖ అధికారి సర్వేశ్వర్‌రావు తెలిపారు. చందంపేట మండలం కంభాలపల్లి, దేవరకొండ రేంజ్ పరిధిలో అటవీ ప్రాంతాన్ని ఆయన సందర్శించారు. మాట్లాడుతూ నల్లమలలో అటవీ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించిన నిధులతో బేస్‌క్యాంపులు, 300కు పైగా నీటితొట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా నీటితొట్లలో ఎప్పటికప్పుడు సమృద్ధిగా నీరు అందుబాటులో ఉంచుతున్నట్టు తెలిపారు. అనుమతిలేకుండా నల్లమలలో పర్యటిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.



# నీరుగారిన కల్లాల నిర్మాణ పథకం!

భూపాలపల్లి : ప్రకృతి వైపరీత్యాలు ఒక వైపు, ప్రభుత్వాల నిర్లక్ష్య ?ధోరణి మరోవైపు రైతుల ను కంటతడి పెట్టిస్తున్నాయి. అకాల వర్షాలకు పంటలు తడిసి ముద్దవుతుండగా గుండెలు బాదుకుంటున్న అన్నదాతల బాసటగా నిలవాల్సిన పాలకవర్గాలు పంతాలకుపోయి మరింత కుంగదీస్తున్నాయి. పంట కల్లాల పథకం అమలు విషయంలో చోటుచేసుకున్న పరిణామాలే ఇందుకు నిదర్శనం. రైతులు తమ ఉత్ప త్తులను ఆరబోసుకొనేందుకు జాతీయ ఉపాధిహామీ పథకం కింద మంజూరు చేయాల్సిన పంట కల్లాల నిర్మాణాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. ఎంతో ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైరం వల్ల పూర్తిగా ఆగిపోయింది. 2021లో ప్రారంభి 2022 నుంచే దీన్ని నిలిపివే శారు. దీంతో తమ పంటలను కాపా డుకోవాలనుకున్న రైతుల ఆశలు అడియాసలే అయ్యాయి. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా కల్లాల నిర్మాణ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి శాఖకు అప్పగించింది. కల్లాలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ పదే పదే ఆదేశాలు జారీ చేసినా అధికారులు చొరవచూపలేదు. ప్రభుత్వ ప్రాధాన్య పథకం అయినప్పటికీ అంతగా పట్టించుకోలేదని తెలుస్తోంది. జిల్లాకు కేటాయించిన కల్లాల నిర్మాణాల్లో పది శాతం కూడా పూర్తి చేయకపో వడం విమర్శలకు తావిస్తోంది. జిల్లా వ్యాప్తంగా 1,313 కల్లాలు మంజూరైతే 129 మాత్రమే నిర్మించారు. రైతులు తమ భూముల్లో కల్లాలు నిర్మించుకునేం దుకు మూడు రకాలుగా నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. 50 చదరపు మీటర్లకు రూ. 60 వేలు, 60 చదరపు మీటర్లకు రూ. 70 వేలు, 75 చదరపు మీటర్‌కు రూ. 80 వేలు ఖర్చు చేయాలని ఆదేశించింది. అయితే.. దీనిపై అధికారులు కొంత నిర్లక్ష్యంగా వ్యవహరించారని తెలుస్తోంది. పంట కల్లాల నిర్మాణంపై రైతుల్లో అధికారులు అవగాహన కల్పించలేదనే విమర్శలు ఉన్నాయి. కొందరు రైతులు ముందుకు రాగా అంతవరకే నిర్మాణాలు పూర్తి చేసి చేతులు దులుపుకున్నారని తెలుస్తోంది. మరికొందరు రైతులు పంట కల్లాలు నిర్మించుకుంటామని ముందుకొచ్చినా పూర్తిస్థాయిలో సహకరించలేదనే ఆరోపణలు ఉన్నాయి. తమ వ్యవసాయ భూముల్లోనే కల్లాలు నిర్మించుకుంటే దూరభారం ఎక్కువై ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు సకాలంలో అక్కడికి చేరుకోలేమని, ఇంతలోనే ఆరబోసిన పంటలు దెబ్బతినే ప్రమాదం ఉందని పలువురు రైతులు అధికారుల దృష్టికి తెచ్చారు. తమ ఇళ్ల వద్దే కల్లాలు నిర్మించుకొంటామని, అందుకు ప్రభుత్వపరంగా సహకరించాలని కోరారు. దీనికి అధికారులు ససేమిరా అన్నారు. ఇళ్ల వద్ద కల్లాలు నిర్మించుకునేందుకు అనుమతి ఇవ్వలేదు. అధికారులు ఇలా మొండిగా వ్యవహరించడం వల్ల కల్లాల నిర్మాణం లక్ష్యానికి ఆమడదూరంలోనే ఉండిపోయింది. ఈలోగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైరం వల్ల ఈ పథకం పూర్తిగా నీరుగారిపోయింది. దీంతో రైతుల్లో ఉన్న కొద్దిపాటి ఆశలు కూడా ఆవిరైపోయాయి. మహాత్మగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే పనులకు కొన్ని నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. ముఖ్యంగా ఏదైనా పనులకు శ్రీకారం చుట్టాలంటే కేంద్ర అనుమతి తప్పనిసరి. అయి తే.. రాష్ట్ర ప్రభుత్వం పంట కల్లాల నిర్మాణ విషయంలో కేంద్రాన్ని సంప్రదించలేదని తెలుస్తోంది. కేంద్రం అనుమతి లేకుండానే ఈ పథకాన్ని ప్రారంభించింది. ఇలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నెలకొన్న వైరంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ప్రభుత్వాలు రాజకీయ కుమ్ములాటలో తమను బలిచేయడం ఏమిటని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





# రేషన్ దుకాణాల్లో రేపటి నుంచి ఫోర్టిఫైడ్ రైస్ పంపిణీ

జనగామ : పేదలకు పోషకాలతో కూడిన బియ్యాన్ని అందించి, వారిలో రోగనిరోధక శక్తిని పెంచాలనే ఉద్దేశంతో ప్రభుత్వం బలవర్థక బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టింది. గత ఏడాది రాష్ట్రంలోని జయశంకర్ భూపాలపల్లి, కొమురంభీమ్ అసిఫాబాద్ జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించగా, ఈనెల నుంచి అన్ని జిల్లాల్లో దీన్ని అమలు చేయనున్నారు. ఇప్పటికే జనగామ జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలకు ఫోర్టిఫైడ్ బియ్యాన్ని పంపిస్తున్న రాష్ట్రసర్కార్ ఇక నుంచి అన్ని రేషన్ దుకాణాల ద్వారా పేదలకు సైతం అవేరైస్ అందించాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించి గత సంవత్సరం కార్యాచరణ ప్రారంభించగా, ఈనెల నుంచి ప్రభుత్వం అమల్లోకి తెస్తోంది. సాధారణ బియ్యంలో ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బీ–12 వంటి సూక్ష్మ పోషకాలను కలపడాన్ని ఫోర్టిఫికేషన్ అంటారు. సాధారణ బియ్యాన్ని పిండిలా మార్చి అందులో మోతాదును బట్టి పోషకాలను కలుపుతారు. ఈ మిశ్రమాన్ని తిరిగి బియ్యంగా మార్చి, పోషకాలతో కూడిన ఆ రైస్‌ను సాధారణ బియ్యంలో కలుపుతారు. దీన్నే రైస్ ఫోర్టిఫికేషన్ అంటారు. పోషకాలను కలిపిన బియ్యాన్ని ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్స్ (ఎఫ్ఆర్‌కే)గా పిలుస్తారు. 99 కిలోల సాధారణ బియ్యంలో ఒకకిలో ఫోర్టిఫైడ్ రైస్‌ను కలుపుతారు. ఇలా కలిపిన బియ్యాన్ని రేషన్ దుకాణాల ద్వారా పేదలకు పంచుతారు. కాగా, ఫోర్టిఫైడ్ బియ్యాన్ని హైదరాబాద్‌లోని పలు పరిశ్రమలు తయారు చేసి, జిల్లాల వారీగా మిల్లులకు పంపిస్తారు. ఇలా పంపిన ఫోర్టిఫైడ్ బియ్యాన్ని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులకు రేషన్ బియ్యం అందించే మిల్లులకు కేటాయిస్తారు. మిల్లుల్లో ఉన్న బ్లెండింగ్ సౌకర్యం ద్వారా 99 కిలోల సాధారణ బియ్యాన్ని కిలో ఫోర్టిఫైడ్ బియ్యం కలిసే విధంగా అమరిక ఉంటుంది. ఇలా బియ్యం అంతా ఫ్టోరిఫైడ్ బియ్యం కలిసేలా చేస్తారు. వీటిని రేషన్‌షాపులు తరలిస్తారు. కాగా, జిల్లా లో ఈ ప్రక్రియ గత ఆరునెలల నుంచి జరుగుతోంది. ఇక నుంచి అందరికీ ఈ బియ్యం అందించనుండడంతో బ్లెండింగ్ సౌకర్యం ఉన్న మిల్లులకే ధాన్యం కేటాయింపులు చేయాలని అధికారులు భావిస్తున్నారు. చిన్నారులు, బాలబాలికలు, గర్భిణుల్లో రక్తహీనతను తగ్గించి వారిలో రోగనిరోధక శక్తిని పెంచాలనే లక్ష్యంతో బలవర్థక బియ్యం పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వం తొలుత శ్రీకారం చుట్టింది. ఆ తర్వాత పేదలకు సైతం ఫోర్టిఫైడ్ రైస్‌ను ఇవ్వాలని నిర్ణయించింది. దీని ద్వారా రేషన్ బియ్యమే తింటూ కాలం వెల్లదీస్తున్న పేదలకు పోషకాలను అందించాలని ప్రభుత్వం సంకల్పించింది. ఫోర్టిఫైడ్ బియ్యం ద్వారా శరీరానికి కావాల్సిన ఐరన్, ఫోలిక్, విటమిన్ బీ–12 వంటి ముఖ్యమైన సూక్ష్మపోషకా లు అందుతాయి. దీని వల్ల మనుషుల్లో రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు రక్తహీనతను అరికట్టవచ్చన్నది ప్రభుత్వం ఉద్దేశ్యం. ఈ బియ్యాన్ని కడిగినప్పటికీ అందులని పోషకాలు బయటకు పోవని అధికారులు చెబుతున్నారు. రేపటి నుంచి జనగామ జిల్లా వ్యాప్తంగా 4,86,690 మందికి బలవర్థక బియ్యం పంపిణీ చేయనున్నారు. ఇందు కోసం జిల్లా



యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. అందుకు కావాల్సిన బియ్యాన్ని గోదాముల ద్వారా రేషన్ షాపులకు తరలించారు. జిల్లా వ్యాప్తంగా 335 రేషన్ దుకాణాలు ఉండగా, వీటి పరిధిలో 1,61,239 ఆహారభద్రతా కార్డులు ఉన్నాయి. ఒక్కరికి ఆరుకిలోల చొప్పున జిల్లా వ్యాప్తంగా 2426.010 మెట్రిక్ టన్నుల బియ్యం అవసరం కాగా.. ఆ మేరకు అందుబాటులో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇప్పటివరకు అంగన్‌వాడీ కేంద్రాలు, స్కూళ్లలో మధ్యాహ్న భోజనానికి కెర్నల్స్ కలిపిన దొడ్డు బియ్యాన్ని ఇప్పటిదాకా పంపిస్తున్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**